నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

శుక్రవారం 12-07-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 86 రూ॥ 6.00



నేటిధాత్రి TELUGU DAILY

రిపోర్టర్లు కావలెను

గత "20 సంవత్సరముల" నుండి అత్యంత ప్రజాధరణ పొందుతున్న "నేటిధాత్రి" దినపత్రికలో పనిచేయుటకు

"ఆంధ్రప్రదేశ్" లోని అని జిల్లాలకు

"స్టాఫ్ రిపోర్టర్లు" మరియు "మండల రిపోర్టర్లు" కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలసిన నెంబర్లు 9908658888 8297779999









# తెలుగు నేలపై చంద్రమహోదయం


చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888


## నవ్యాంధ్ర సారథి...అమరావతి వారథి!

### నాదేవుడు చంద్రబాబు రేపటి తెలుగు వెలుగు లోకేష్ అంటున్న యువ నాయకుడు తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర తెలుగు యువత కార్యక్రమాల కో-ఆర్డినేటర్ "అనిమిని రవినాయుడు" "నేటిధాత్రి ఎడిటర్" కట్టా రాఘవేంద్రరావుతో నవ్యాంధ్ర భవితపై చెప్పిన ఆసక్తికరమైన విషయాలు ఆయన మాటల్లోనే....

- తెలుగు నేల పులకరించేలా ప్రగతి.
- రాజకీయాలలో చంద్ర చాణక్యం.
- పరి పాలనలో గుప్తులను మించిన సంక్షేమం
- తెలుగు నేలనేలిన శాతవాహన రాజ్యానికి చంద్రోదయం.
- అన్ని వర్గాల ఆశా కిరణం.
- తెలుగు జాతి భవిష్యత్తుకు చైతన్య రథం.
- ముప్పై ఏళ్ల క్రితమే జన్మభూమి అభివృద్ధి మొదలుపెట్టారు.
- హైదరాబాదును ప్రపంచానికి పరిచయం చేశారు.
- సైబరాబాద్ నిర్మాణం చేసి చంద్ర కాంతులు పంచారు.
- సాంకేతిక విద్యను తెలుగు యువతకు అందించారు.
- విదేశాలలో తెలుగు జాతి ప్రస్థానానికి పునాదులు వేశారు.
- సాఫ్ట్ వేర్ రంగాన్నే కొత్త పుంతలు తొక్కేలా చేశారు.
- అమరావతికి నిన్న శ్రీకారం చుట్టారు.
- ఇప్పుడు అమరావతికి మళ్ళీ ఊపిరి పోయనున్నారు.
- తెలుగు వారికి రాజధానికి నవ కాంతులు తెస్తున్నారు.
- ఐదేళ్ల క్రితమే కియా కార్‌ను పరుగులు పెట్టించారు.
- రేండేళ్లలో భవ్య రాజధాని అమరావతిని ప్రపంచ పటంలో పెట్టనున్నారు.
- పోల 'వరం' పూర్తి చేసి ఆంధ్రుల కల నెరవేర్చనున్నారు.
- పట్టిసీమకు పూర్వ వైభవాన్ని తెచ్చి సీమలో సిరిసంపదలు పెంచనున్నారు.
- రాయలసీమను రతనాల సీమ చేయనున్నారు.
- కోన సీమకు కొత్త శోభలు అద్దనున్నారు.
- పెట్టుబడుల వెల్లువ తెచ్చి పారిశ్రామిక దారులు వేయనున్నారు.
- యువతరం కలలకు రెక్కలు తొడగనున్నారు.
- ఐదేళ్లలో అమరావతిని అంతర్జాతీయ నగరాలకు దీటుగా నిలబెట్టనున్నారు.
- రాజనీతిలో తన పాలనతో రాయల సరసన నిలిచారు.

**తెలుగు నేలన చరిత్రలో ఆచంద్రతారార్కం నిలిచిపోతారు.**

మిగాతా 12లో

నిర్భయమైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

Friday 12-7-2024 Page :12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 85 Rs 6.00







Chief Editor

Katta Raghavendra Rao

9063524196, 9908658888



Scan QR to hear and read this news in our Netidhatri

Netidhatri exclusive

## Harish Rao will coordinate the 'Padayatra'

- BRS hopes this 'yatra' transforms into victory tour
- Preparations started in the month of June and completes by the end of July.
- Padayatra will be launched in auspicious month of 'Sravana'
- Plans prepared to continue it for three years
- KTR remains with people before one year of next elections
- This tour programme continues with the inspiration of Telangana movement
- KTR will spend one month in each constituency
- Moving forward with understanding the problems of the people
- Protests will be undertaken against government's failures
- Agitations will be taken up demanding solutions
- New approach in gathering the people
- Arrangements made to people to join voluntarily

- Achieving victory in coming local body and next Assembly elections is only the goal



# KTR 'padayatra' SOON!

HYDERABAD,NETIDHATHRI:

Finally BRS working President Kalvakuntla Taraka Rama Rao decided to take up 'Padayatra' in entire Telangana. This is the reliable information received from the BRS leaders. It is decided that Siddipet MLA Harish Rao to coordinate this overall tour programme. There is a demand among the BRS cadre that the top leadership shall come out into the masses, just by relinquishing its ego and over confidence that antagonism against Congress will make the people to give power again to BRS. On the other side BJP also willing not to leave any opportunity that may leads it to gain power. There is also growing opinion among people to give one chance to BJP to rule the state. Now it is essential to BRS leadership to come out of the reproach that party lost power due to its egotism filled leadership. At the same time it their primary responsibility is to turn the negative opinion among the people against them into favourable. It may good or bad KCR never come outside the opinion fixed among the people. It may be considered that his age and health also won't permit him to conduct extensive tours in the state. For this reason it is essential to make KTR to enter into the field and always be in outreach the people. For this purpose 'Padayatra' is only the way for him to intermingle and interact with people. Really speaking KCR and Harish Rao have got the recognition as mass leaders in the party. Kavita is also mass leader where as KTR is considered to be class leader. While BRS was in power KTR praised as 'teacher' in the party. Now after losing power nobody is considering him because he won't have the recognition as mass leader. A mass leader always either in power or not people used to remember them every time so that always they will have a chance to bring the party into power even though it faced defeat for one or more times. Now it is the time for KTR to transform himself into mass leader because a mass leader is able to create opportunities every time for him where as class leaders able to shine only when an opportunity arises. KCR rise to this level only because of his capability as mass leader. KCR has excellent oration power using Telangana dialect. This 'class leader' brand became an obstacle for KTR to grow further in politics. KTR is capable enough to mingle with people with his oration power but still more transformation is required. When he was in power, he used to talk and negotiate with intellectuals and received appreciation from all sections. This type of ability is not useful when going into the masses. There he shall use the language that can be easily understand by the people and he must capable enough to use the words those can reach the hearts of masses. Then only he can get the acceptability from the people. When we observe Harish Rao, his behaviour with officials as well as people is timely in nature and moves freely as per the situation. This ability made Harish Rao to stand as mass leader. In any country mass leaders were able control the politics. The names of NTR or YSR have never forgotten by people because of their charishamtic and mass leaderships. When comes to Telangana KCR remains such leader who created his unique image in the hearts of people as achiever of separate state. Even in America people now want Trump as their president who is a mass leader. Our Prime Minister Narendra Modi came to power successive third time only because of his capability as mass leader. Look at Revanth Reddy...now well established as mass leader in Congress. All those seniors in the party now remain in silent because of lack of these qualities. The leader who identifies the pulse of the people only becomes mass leader. The ability of a leader to outreach the people, create a special page in the political history of a country or a region.

There is strong opinion among the cadre that with the 'padayatra' of KTR only party will revive in the state. Any leader of the party shall do the things those create confidence among the people. They put every step forward as per the wishes of the party cadre. In previous time 'padayatras' considered as successful formulae for the revival of a party. They were mainly concentrated on the issues of the people. When comes to Andhra Pradesh, it is considered as YS Rajasekhar Reddy padayatra is first such one. Where as in Telangana KCR remains the first leader for 'padayatras'. He first conducted his padayatra demanding Krishna River water to Telangana. Later he went on padayatra demanding to solve the fluoride problem in Nalgonda district. The Rajasekhar Reddy padayatra is considered as for political cause and meant to come into power. Since then Padayatras became very common in Telugu states and those who have done these yatras later came into power also. That means, these 'padayatras' became as ladder for getting into power. After YSR, Chandrababu Naidu went on padayatra and became first chief minister of new Andhra Pradesh. Then Y.S. Jaganmohan Reddy conducted his padayatra which made him to become Chief Minister. Even in last year Lokesh conducted Padayatra which may considered successful in bringing TDP into power. When come to Telangana, Bandi Sanjay conducted Padayatra in the name of 'Praja Sangrama Yatra'. Later Revanth Reddy went on Padayatra which became successful to facilitated Congress to come into power. Even present Deputy Chief Minister Bhatti Vikramarka also conducted Padayatra.

When we come to National Level Rahul Gandhi conducted padayatra in entire India. With this effect Congress strength has grown in Lok Sabha and now Rahul Gandhi is able to exhibit his statesmanship. Sharmila daughter of YSR conducted padayatra in Telangana. Instead of Telangana if she conducted her padayatra in Andhra Pradesh, she might have receive some positive result. Now KTR wants to grow as strong leader. For this purpose he is now willing to go for Padayatra. Preparations for this started in the month of June and will be finished by the end of July. Being this is month of Ashada, he want's start his tour in the auspicious month of 'Sravana'. After having holy both in River Godavari at Basara he will start his padayatra. Unlike the previous padayatras, KTR wants to conduct it in different way. Generally every time politicians used to count how many kilometres they have travelled on single day. Instead KTR wants spend much more time with people not counting the kilometres. In general political leaders used to travel 14 kilometres per day in which they used to meet party leaders and have lunch in a specific place. Now KTR wants to continue his Padayatra creating awareness among the people on Telangana. He will explain in detail to people about the position of Telangana ten years back and now how it has been developed. He will also share with the people on water facilities, power supply and village tanks condition comparing with previous governments. He mainly concentrates on how BRS government transformed the state in rice bowl and green belt along with other developments made during its tenure. Plans are being prepared to conduct this padayatra at least for two or three years. This tour not only covers every constituency in the state but also KTR spends one month period in each. In general every constituency contains four or five mandals. Every mandal consist of 30 villages. So in every constituency KTR padayatra covers in 150 villages. Like that KTR wants to build confidence among the cadre and will also get an idea about the problems faced by the villages. At the same time KTR also fight against the problems faced by those villages. That means he will conduct Dharnas and Rastarokos depending on the necessity. In this situation party has to concentrate on collecting more masses. At the same time the campaign for local body elections will also covered. After covering all constituencies, this padayatra will ends in Bhadradri.

## Yatra Starts From Basara





## This Well Ends At Bhadradri

నేటిధాత్రి
# జిల్లాల అనుబంధం
12-07-2024 శుక్రవారం

## శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎస్సార్

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహా స్వామిని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దర్శించుకున్నారు. ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు, అధికారులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయం లోపల ఎమ్మెల్యే జీఎస్సార్ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యేకి అందజేశారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ పీఏసీఎస్ చైర్మన్ గండ్ర సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.



## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు

**జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు**

**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం రహదారికి అనుకుని ఉన్నటువంటి రసూల్ పల్లి స్టేజి వద్ద నేరాల నియంత్రణ కొరకు అక్కడ ఉన్నటువంటి దుకాణదారులకి సీసీ కెమెరాల యొక్క ఉపయోగం మరియు వినియోగం గురించి తెలియజేసి వారి సహకారంతో పోలీస్ వారు ఐదు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఏదైనా దొంగతనాలు, నేరాలు, ఆకృత్యాలు,అసంఘటిత కార్యకలాపాలు జరగకుండా ఒకవేళ జరిగిన సమయంలో సీసీ కెమెరాలు పోలీసుల దర్యాప్తుకు ఎంతగానో ఉపయోగపడటం జరుగుతుందని, నేరస్తులను, నిందితులను, దొంగలను,అనుమానితులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ముఖ్య పాత్ర పోషిస్తాయనీ ఏసిపి తెలియజేశారు. యువకులంతా శాంతి భద్రతల పట్ల గౌరవ మర్యాదలతో వ్యవహరించాలని,అక్రమ రవాణాలు, అసంఘటిత కార్యకలాపాలు, మోసపూరిత దందాలు, మాదకద్రవ్యాల వినియోగాలు, గ్రామాలలో అనుమానిత వక్తులు సంచరించడం ఇలా చట్టవ్యతిరేక చర్యలు ఏవైనా మీ దృష్టికి వచ్చిన,చూసిన ప్రతిఒక్కరు మీయొక్క బాధ్యతగా వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించి సహకరించి నేరాల నియంత్రణలో భాగస్వాములు కావాలని కోరారు.కెమెరాలు ఏర్పాటు చేయడానికి సహకరించిన దుకాణ దారులను ఏసిపి వెంకటేశ్వర్లు అభినందించారు. కెమెరాలను బిగించిన పిదప స్టార్ట్ చేసి వాటి పనితీరుని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి వెంకటేశ్వర్లు, ఎస్సై శ్రీధర్, స్థానిక నాయకులు, దుకాణదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.







# జోరుగా ఇసుక అక్రమ రవాణా

- మొదలైన ఇసుక మోసం.
- రేగుపల్లి ఇసుక ర్యాంపులో మొదలైన దందా
- పట్టించుకోని దుమ్ముగూడెం అధికారులు
- ఏడి మైన్స్, టిఎస్ఎండిసి పిఓ నిర్లక్ష్య వైఖరి
- కోట్లాది రూపాయల దండుకునే యత్నంలో కొంతమంది గిరిజనేతర ఆంధ్ర ఇసుక వ్యాపారులు.

**భద్రాచలం, నేటిధాత్రి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దుమ్మగూడెం మండలం రేగుపల్లి గ్రామంలో నందుల చెలక గ్రామపంచాయతీ సొసైటీ సభ్యుల పేరు మీద ఇసుక ర్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. గిరిజనుల ఆర్థిక అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఇసుక ర్యాంపు గిరిజనేతరులకు వరంగా మారింది. గిరిజనులను అడ్డం పెట్టుకొని కొంతమంది బడా గిరిజనేతరులు నామమాత్రము డబ్బులు గిరిజన సొసైటీకి చెల్లించి కోట్లాది రూపాయలు దండుకొనే ప్రయత్నం, మోసం మొదలైంది. రేగుపల్లి ఇసుక ర్యాంపు మొదలైన దగ్గర నుండి నిత్యం చట్ట విరుద్ధంగా తమ ఇష్టానుసారంగా నడుపుతూ తోడేళ్లలా ఇసుకను తోడుకుంటూ డబ్బులు దండుకునే ప్రయత్నం మొదలైంది గిరిజన చట్టాల ప్రకారం ఇసుక ర్యాంపులను గిరిజనులు మాత్రమే నిర్వహించాలని, నదిలోకి ఎటువంటి యంత్రాలను కూడా తీసుకువెళ్లి లోడింగ్ చేసేందుకు అనుమతి లేదు. సొసైటీ సభ్యులు ఆ ప్రాంత వాసులు మాత్రమే ఇసుకను ఎత్తి వచ్చిన డబ్బులను తమ అవసరాలకు వినియోగించుకోవడం జరుగుతుంది. కానీ ఇక్కడ పరిస్థితి అందుకు భిన్నంగా తయారయింది. గోదావరి నదిలోకి ప్రోక్లైన్లు, పెద్ద పెద్ద లారీలను తీసుకొని వెళ్లి లోడింగ్ చేసుకొని ఒడ్డు మీద డంపింగ్ చేయడం నిత్య కృత్యమైంది. దుమ్ముగూడెం మండల తహాసిల్దార్, టీ ఎస్ ఎం డి సి పి ఓ, ఏడి మైన్స్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదంటే ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. తక్షణమే ఆ ఇసుక ర్యాంపును రద్దుచేసి గిరిజనేతర వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని కోరుతున్నాను.

## చట్టాలపై అవగాహన కల్పించేందుకే 'కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం'

- బెల్లంపల్లి ఏసిపి రవికుమార్
- యువత చెడు వ్యసనాలకు బానిస కాకూడదు
- మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి
- వాహనదారులు సరైన ధృవపత్రాలు కలిగి ఉండాలి..
- ఆర్కేపి ఎస్ఐ రాజశేఖర్

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి :**
ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు, పోలీస్ చట్టాలపై అవగాహన కల్పించేందుకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం అని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ అన్నారు. గురువారం బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ నేతృత్వంలో రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పులిమడుగు గ్రామంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, ఆర్కేపి ఎస్ఐ రాజశేఖర్ లు మాట్లాడుతూ.... రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, మంచిర్యాల డిసిపి భాస్కర్‌ల ఉత్తర్వుల ప్రకారం పులిమడుగు గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రజలు చట్ట విరుద్ధమైన కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా యువత కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్తులో ఇబ్బందికరంగా మారుతున్నదని అన్నారు. వాహనాలు నడిపేవారు సంబంధిత వాహనాల డాక్యుమెంట్లతో పాటు హెల్మెట్ ధరించాలని సూచించారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వవద్దన్నారు వాహనాలకు సంబంధించిన ప్రతాలు ఉండాలని, లేని పక్షంలో సదరు వాహనాన్ని పోలీసులు సీజ్‌చేస్తారని స్పష్టం చేశారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకూడదని అన్నారు. గ్రామంలో స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని వాటికి పోలీసుల సహకారం ఉంటుందని అన్నారు. భద్రతాపరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. సైబర్ నేరాలు ,రోడ్డు ప్రమాదాల నివారణ, ఆత్మహత్యలు, లైంగిక వేధింపులు, గంజాయి వంటి సమాజాన్ని పట్టిపీడిస్తున్న దురాచారాలపై చైతన్యం కలిగి ఉండాలని ప్రజలకు సూచించారు. షీ టీం, డయల్ 100 గురించి అవగాహన కల్పించారు. తనిఖీలలో భాగంగా సరైన ధ్రువపత్రాలు లేని 96 ద్విచక్ర వాహనాలు, ఆరు ఆటోలు, ఒక కారును స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ల గురజాల, బెల్లంపల్లి ఒకటవ, రెండవ పట్టణ ఎస్సైలు, ఆర్ ఎస్ఐ లు ,స్పెషల్ ఆర్మడ్ సిబ్బంది,మందమర్రి సర్కిల్ పరిధిలోని 60 మంది పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## బోర్ వెల్ మోటర్ సమస్య తీర్చిన ఎమ్మెల్యే

**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా భీమరం మండలం కొత్తగూడెం పెద్దమ్మ తల్లి కాలనీలో బోరు మోటర్ కాలిపోవడంతో ఆ కాలనీవాసులు కొన్ని నెలలుగా తాగునీటి కోసం త్రీవా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మంతెన సమ్మయ్య, జోడు సంపత్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. గురువారం రోజు కొత్త బోర్ మోటార్, పంపుసెట్, స్టార్టర్‌లు బిగించి తాగునీటి సమస్య తీర్చడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## ప్రకాష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
నూతనంగా ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా ఎన్నికైన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయితే ప్రకాష్ రెడ్డి కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎంపీ కడియం కావ్య ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరైనారు అనంతరం బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ చల్లూరు మధు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర కొమురయ్య పిప్పాల రాజేందర్ గండ్ర సత్యనారాయణ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలి

**ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్**

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకులను కార్పొరేట్ కంపెనీలకు వేలం వేయకుండా తెలంగాణ నుండి శ్రావణపల్లి బ్లాక్ ను సింగరేణి సంస్థకే కేటాయించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం కేంద్ర ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనుల వేలం వేయడాన్ని నిరసిస్తూఏఐటీయూసీ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిఎం కార్యాలయం ముందు 5వ రోజు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ దీక్షలను ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, మాతంగి రామచందర్, గురిజెపల్లి సుధాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై దీక్షా శిబిరంలో కార్మికులకు దండాలు వేసి దీక్షలను ప్రారంభించారు. 5 వరోజు భాగంగా భూపాలపల్లి ఏరియా కేటీకే ఓసి 2, ఏరియా హాస్పిటల్ ఫిట్ కమిటీ నాయకులు సికిందర్ సింగ్, తాళ్ల పోశం, రాయనర్స్, క్యాథరాజు సతీష్, కార్మికులు సుమారు 50 దీక్షలో పాల్గొన్నారు.



## ఘనంగా కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**చందుర్తి, నేటిధాత్రి:**
చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని గురువారం భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ 53వ జన్మదినం పురస్కరించుకొని గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి, నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ,అనంతరం స్వామి వివేకానంద విగ్రహం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తన పాదయాత్ర ద్వారా తెలంగాణ ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని, ప్రజాగొంతుకై నిలిచి తెలంగాణలో కమల దళానికి ఊపుతెచ్చారని, ప్రజా ఆశీర్వాదంతో రెండవ సారి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా ఘనవిజయం సాధించి. తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు దుర్శెట్టి రాజు, పత్తిపాక శ్రీనివాస్, లోకోజి సతీష్ ,జక్కని రాజేశం, హన్మయ్య చారి,మట్క%శీ% మల్లేశం,పాటి సుధాకర్,ముకేశ్,నగురం తిరుపతి,ఎన్నం శ్రీధర్, కోన రమేష్, పిసరీ వెంకటేష్,తూమ్ గణేష్ ,లక్క అనిల్, పత్తిపాక మల్లయ్య, నేరెళ్ల నాగరాజు, దొంతుల అశోక్,గుర్రం నరేందర్,పొలాస సతీష్,పొంచెట్టి తిరుమల్ మరియు బండి సంజయ్ అభిమానులు పాల్గొన్నారు



## న్యాయవాదిపై ఏఎస్పై దాడికి నిరసనగా న్యాయవాదులు విధుల బహిష్కరణ

**భద్రాచలం, నేటిధాత్రి :**
సిద్దిపేటలో న్యాయవాది పై ఏ ఎస్సై అమానుషంగా దాడి చేసి గాయపరిచిన పోలీసుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ,అలాగే న్యాయవాదులు రక్షణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జే ఎఫ్ సి ఎం మేజిస్ట్రేట్ ఎం వెంకటేశ్వర్లు కు వినతి అందించి కోర్టు ఎదుట నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు టెకి చైతన్య ,జనరల్ సెక్రటరీ పూసాల శ్రీనివాసచారి, సీనియర్ న్యాయవాది , జాయింట్ సెక్రటరీ విద్యాదారి,గ్రంధాలయకార్యదర్శి పేరాల వెంకటేశ్వర్లు,మాజీ ఏజిపిలు గొడపర్తి నాగరాజు,పడిసిరి శ్రీనివాస్రావు,రావి రాం మోహన్ రావు,కాపుల ప్రకాష్,బండారు రమేష్,అరుణశ్రీ,తాతా లలిత,భాసం శారద,ఉప్పు గౌతమ్,దాట్ల సంధ్య,మాలవి, అంజలి,విజ్జగిరి రవితేజ,రాంబాబు,పాల్గొన్నారు.




## నేటిధాత్రి దినపత్రిక వార్తకు స్పందించిన మున్సిపల్ అధికారులు

**మోరి జాం తొలగింపు**




**వనపర్తి, నేటిధాత్రి :**
వనపర్తి పట్టణంలో 33 వ వార్డులో మాజీ ఎమ్మెల్యే జయ రాములు ఇంటి ఎదురుగా సీనియర్ జర్నలిస్ట్ పోలిశెట్టి బాలకృష్ణ ఇంటిదగ్గర మోరి జామ్ కావడంతో మురికి నీరు ముందరికి పోవడం లేదు. వార్త నేటిధాత్రి దినపత్రికలో పబ్లిష్ కావడంతో మున్సిపల్ అధికారులు స్పందించి కార్మికులను పంపి మోరీ జామును తొలగించారు. మున్సిపల్ బిల్ కలెక్టర్ కాగితాల శ్రీనివాసులు జవాన్ కృష్ణ దగ్గరుండి మోరి జామును కార్మికులతో తీయించారు. ఈ సందర్భంగా నేటిధాత్రి దినపత్రికకు మున్సిపల్ చైర్మన్ కమిషనర్ కు 33 వ వార్డు ప్రజల తరఫున కాంగ్రెస్ నాయకులు కూరగాయల రవి ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరము

**జైపూర్ మండలంలో క్యాంపు ఏర్పాటు**

**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ మంచిర్యాల వారి ఆధ్వర్యంలో జులై 15వ తారీకు సోమవారం రోజున ఉదయం 9 గంటల నుంచి 1:00 వరకు జైపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో కంటి పరీక్షలు కంటికి సంబంధించిన అన్ని రకముల సమస్యలకు పరీక్షలు కంటి వైద్య నిపుణులచే నిర్వహించబడును. అవసరమైన వారికి మందులు లయన్స్ క్లబ్ మంచిర్యాల వారి సహకారంతో తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి ఉచితంగా ఇవ్వబడును. ఈ కంటి వైద్య శిబిరము నందు 50 సంవత్సరాల పైబడిన వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించి కంటిలో శుక్లాలు, పొరలు ఉన్నయెడల వారిని గుర్తించి ఆపరేషన్ అవసరం ఉన్నచో వెంటనే రేకుర్తికి లోని లయన్స్ క్లబ్ ఐ హాస్పిటల్‌కి ఉచిత బస్ సౌకర్యంతో తీసుకెళ్లి ఉచిత కంటి ఆపరేషన్లు చేయించనున్నారు. పేషంట్ మరియు వెంట ఉన్న ఒక అటెండెడ్ వ్యక్తికి కూడా ఉచిత భోజన వసతి కల్పించి మరుసటి రోజున ఉచిత రవాణా సౌకర్యంతో మీ గ్రామంలో చేర్చనున్నారు. రేకుర్తి లయన్స్ క్లబ్ కంటి హాస్పిటల్ నందు ఉత్తముగా కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించబడును. కావున జైపూర్ మండల పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నారు. ముఖ్య గమనిక: ఉచిత కంటి వైద్యం శిబిరానికి వచ్చేవారు తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు తీసుకొని రాగలరు మరియు సెల్ నెంబర్, రెండు దుప్పట్లు, ఒక ప్లేట్, గ్లాస్ వెంట తీసుకుని రాగలరు. కంటి ఆపరేషన్ కు రేకుర్తి ఆసుపత్రికి వెళ్లేవారు రక్త పరీక్ష కొరకు 220 రూపాయలు రేకుర్తి హాస్పిటల్ లో చెల్లించాల్సి ఉంటుంది. జైపూర్ మండల పరిసర ప్రాంత ప్రజలందరూ ఉచిత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. లయన్స్ క్లబ్ కంటి వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాన్ని బుధవారం రోజున జైపూర్ మండలం రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ వనజారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వనజా రెడ్డి, వికాస తరంగిణి అశోక్ రావు, లయన్స్ క్లబ్ డైరెక్టర్ సుగుణాకర్ రెడ్డి ఐ క్యాంప్ చైర్మన్, వెంకటేశ్వర్ వైస్ చైర్మన్, డాక్టర్ రాకేష్ రెడ్డి, బాల మోహన్, సయ్యద్ ఇలియాజ్, చంద్రమౌళి, దత్త గౌడ్, మరియు మండల స్థాయి అధికారులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## నేటిధాత్రి కథనానికి స్పందన

**వేములవాడ (రూరల్), నేటిధాత్రి :**
నేటిధాత్రి లో ప్రచురించిన వెలగని దీపాలు కమ్ముకున్న కారు చీకట్లు అనే కథనానికి అధికార యంత్రాంగం స్పందించింది వేములవాడ రూరల్ మండలంలోని ఎదురుగట్ల గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ లీలారాణి కార్యదర్శి శ్యామల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి గ్రామంలోని పలు వీధి లైట్స్ మరియు పారిశుద్ధ్యం మంచినీటి సమస్యపై చర్చించి అతి త్వరలో సమస్యల పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని ఎదురుగట్ల స్పెషల్ ఆఫీసర్ లీలారాణి చెప్పారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ పొన్నం మహేష్ అంగన్వాడి టీచర్ జడ విజయ సిఏ నందిని లైన్ మేన్ గంగారాం మరియు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.




వెలగని వీధి దీపాలు...కమ్ముకున్న చీకట్లు..



## హొటల్లు, దాబాలపై పోలీస్ తనిఖీలు

**కొమురవెల్లి ఎస్ఐ ఎల్ రాజు గౌడ్**

**కొమురవెల్లి, నేటిధాత్రి :**
కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గుర్జ కుంట హొటల్స్ దాబాలపై కొమురవెల్లి ఎస్ఐ ఎల్ రాజు గౌడ్ సిబ్బందితో కలిసి తనిఖీ నిర్వహించగా దాబా లలో సిట్టింగ్ నిర్వహిస్తున్నటువంటి దాబా యజమానులపై కేసులు నమోదు చేశారు అలాగే వారిని ఎమ్మార్వో ముందు బైండోవర్ చేశారు కొమురవెల్లి ఎస్సై రాజు గౌడ్ తెలిపారు దాబాలలో సిట్టింగ్ కు ఎలాంటి అనుమతి లేదు కావున దాబాలలో సిట్టింగ్ నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
12-07-2024 శుక్రవారం



## బీహెచ్ఈఎల్‌లోని శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి అమ్మవారికి కుమ్మర్ల తొలి బోనం

**పటాన్‌చేరు, నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్రంలో ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి తొలి బోనం సమర్పణ కార్యక్రమానికి తెల్లాపూర్ కుమ్మర మహిళ సంఘం ఆహ్వానం మేరకు బీహెచ్ఈఎల్‌లోని శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం లో బోనాల ఉత్సవంలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్ పూర్ మున్సిపాలిటీ 15వ వార్డ్ కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్, తెల్లాపూర్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రేమోన్మాది చేతిలో యువతి తల్లిదండ్రుల దారుణ హత్య




- చెన్నారావుపేట మండలంలో దారుణం..
- యువతి తల్లిదండ్రులను వేట కొడవలితో నరికి దారుణ హత్య.
- యువతి, ఆమె తమ్మునిపై దాడి ఆసుపత్రిలో చికిత్స.
- సంచలనం సృష్టించిన జంట హత్య కేసు.
- నిందితుని కోసం పోలీసుల గాలింపు చర్యలు.
- కుటుంబానికి న్యాయం చేయాలంటూ గిరిజనుల ధర్నా..
- నిందితుడిని కఠినంగా శిక్షించాలి... నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.
- కుటుంబ సభ్యులను పరామర్శించిన పెద్ది దంపతులు.


గాయాలతో తప్పించుకున్న యువతి దీపిక..


నర్సంపేట పోలీస్ స్టేషన్ ముందు ధర్నాకు దిగిన లంబాడ గిరిజనులు..


దాడిలో గాయపడ్డ మదన్ లాల్.


హత్యకు గురైన కుటుంబ సభ్యుల పట్ల మద్దతు పలికిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**నర్సంపేట, నేటిధాత్రి :**
వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలో దారుణం జరిగింది. యువతికి అడ్డుగా ఉండి తనకు కాకుంట చేశారని కుటుంబంపై కక్ష పెట్టుకున్న ప్రేమోన్మాది తల్లిదండ్రులను వేట కొడవలితో అతి కిరాతకంగా నరికి హత్య చేయగా యువతి,ఆమె తమ్ముడు ప్రాణాపాయం నుండి బయటపడ్డారు సంఘటన బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత చెన్నారావుపేట మండలం పదహారుచింతలతండాలో చోటుచేసుకున్నది. పాపయ్యపేట గ్రామ శివారు పదహారుచింతలతండా కు చెందిన బానోతు శ్రీనివాస్ సుగుణ దంపతులకు కుమార్తె కుమారుడు ఉన్నారు. కుమార్తె దీపిక హనుమకొండలో డిగ్రీ చదువుతున్న సమయంలో గూడూరు మండలం గుండెంగా గ్రామానికి చెందిన మేకల నాగరాజు అనే ఆటో డ్రైవర్ తో పరిచయం ఏర్పడింది. వారి పరిచయం ప్రేమగా మారి గత సంవత్సరం అక్టోబర్ నెలలో నాగరాజు యువతీని తీసుకొని వేరే ప్రాంతానికి వెళ్లి ఆ తర్వాత వివాహం చేసుకున్నాడు. తమ కూతురు కనబడటం లేదని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగ దర్యాప్తు చేసిన పోలీసులు కూతురు దీపిక తో నాగరాజును పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. వారు ఇద్దరు మేజర్ కావడంతో ఇద్దరు కలిసి హైదరాబాదులో కాపురం చేస్తున్నారు. ఇటీవల దీపిక తండ్రి శ్రీనివాస్ తన కూతురుకు నచ్చజెప్పి ఇంటికి తీసుకొచ్చాడు. పలుమార్లు పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీలు అయినప్పటికీ కూతురు దీపికను తన ఇంటికి తీసుకొచ్చుకున్నాడు. ప్రియురాలిని తనకు దూరం చేశాడని కక్ష కట్టిన నాగరాజు బుధవారం అర్ధరాత్రి పదహారుచింతలతండాలోని శ్రీనివాస్ ఇంటి వద్దకు చేరుకొని ముందుగా యువతిని లేపి వేటా కొడవలితో చేతులపై నరికాడు వెంటనే గమనించిన తల్లి సుగుణ అడ్డుకొనడంతో ఆమెను తీవ్రంగా నరికాడు. వెంటనే శబ్దాలు విన్న తండ్రి శ్రీనివాస్ తమ్ముడు మదన్ అడ్డు రావడంతో శ్రీనివాస్,మదన్ లను నాగరాజు విచక్షణ రహితంగా పొడిచాడు. అప్పటికే సుగుణ తీవ్ర గాయాల రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి చెందింది. అరుపులు కేకలతో చుట్టుపక్కల బంధువులు చేరుకొని లోపు హంతకుడు నాగరాజు అక్కడి నుండి పరారయ్యాడు. తీవ్ర గాయాలతో శ్రీనివాస్ ను నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందాడు. తీవ్ర గాయాలైన యువతి దీపిక ఆమె తమ్ముడు మదన్ ను చికిత్స నిమిత్తం ఎంజీఎం కు తరలించి అక్కడి నుండి ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఒకే కుటుంబంపై ప్రేమోన్మాది వేట కొడవలితో విచక్షణ రహితంగా దాడి చేయగా తల్లిదండ్రులు మృతి చెందడంతో పాటు యువతి ఆమె తమ్మునిపై దాడికి నిరసనగా నర్సంపేట పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా లంబాడ గిరిజనులు వారి బంధువులతో కలిసి ధర్నా చేపట్టారు. వారికి మద్దతుగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. నిందితున్ని కఠినంగా శిక్షించి ప్రాణాలతో ఉన్న యువత దీపిక ఆమె తమ్మునికి రక్షణ కల్పించి న్యాయం చేయాలంటూ వారు చేస్తున్న ఆందోళన నర్సంపేట పట్టణంలో తారస్థాయికి చేరడంతో వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, ఏసీబీ కిరణ్ కుమార్ రంగంలోకి దిగి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాలను నర్సంపేట పోస్టుమార్టంకు తరలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న మృతదేహాలను సందర్శించి ఓదార్చారు. హత్యకు పాల్పడ్డ నిందితున్ని కఠినంగా శిక్షించాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. కాగా గత నాలుగు రోజులనే నర్సంపేట నియోజకవర్గంలో హత్యలు జరగడం సంచలనం సృష్టిస్తున్నది. హత్యకు పాల్పడ్డ నిందితుడు నాగరాజు పరారీలో ఉండగా అతని కోసం పోలీసులు నెక్కొండ సిఐ చంద్రమోహన్, చెన్నారావుపేట ఎస్సై గూడ అరుణ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు.

## వైద్యశాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే మాధవరెడ్డి



**నర్సంపేట, నేటిధాత్రి :**
హైదరాబాదులోని రాష్ట్ర సచివాలయంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మర్యాదపూర్.నర్సంపేట నియోజకవర్గంలో గల పలు సమస్యల పట్ల వివరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నర్సంపేట పట్టణంలో ఏర్పాటు ఏర్పాటు కోసం జిల్లా ఆస్పత్రి నిర్మాణ పనులు పూర్తిస్థాయికి వచ్చినందున అలాగే మెడికల్ కళాశాల నిర్మాణ పనుల పట్ల వైద్య ఆరోగ్యశాఖ మంత్రితో చర్చించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి అభివృద్ధికి సహకరిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు.

## తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ వరంగల్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**నేటిధాత్రి, వరంగల్ :**
తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీ.ఎస్.జే.యూ) అఫిలియేటెడ్ టూ నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఎన్.యూ.జే.ఐ) – ఇండియా వరంగల్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక టీ.ఎస్.జేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ ఆధ్వర్యంలో కరీమాబాద్ బొమ్మల గుడిలో సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన వారిలో వరంగల్ జిల్లా అధ్యక్షులుగా పోతరవేని రాజన్న, ప్రధాన కార్యదర్శిగా లింగబత్తిని కృష్ణ, ఉపాధ్యక్షులుగా కందికొండ గంగరాజు, శీలం రమేష్, కోశాధికారిగా బత్తుల సత్యం, సహాయ కార్యదర్శులుగా ఈద శ్రీనాథ్, వల్లెపు భాగ్యరాజు, నాగపూరి నాగరాజు, సహాయ కోశాధికారిగా ఆవునూరి కుమారస్వామి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా రావుల నరేష్, పంచకం నర్సయ్య, అడుప అశోక్, కార్యవర్గ సభ్యులుగా పారిజాతం సంతోష్ కుమార్, గోనె కమలాకర్, నాగపూరి అవినాష్, సుంకరి కళ్యాణ్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా నూతన కమిటీ బాధ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రముఖ పాత్ర పోషించింది జర్నలిస్టులేనని గుర్తు చేశారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల కోసం టీ.ఎస్.జే.యూ (తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్) నిరంతరం పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. అనంతరం ఎన్.యూ.జే–ఐ (నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్–ఇండియా) జాతీయ ఉపాధ్యక్షులు నారగోని పురుషోత్తం, టీ.ఎస్.జే.యూ రాష్ట్ర అధ్యక్షులు మేరుగు చంద్రమోహన్ లకు నూతన కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.


పోతరవేని రాజన్న. అధ్యక్షులు.


లింగబత్తిని కృష్ణ. ప్రధాన కార్యదర్శి.


కందికొండ గంగరాజు. ఉపాధ్యక్షులు.


బత్తుల సత్యం. కోశాధికారి.

## ఒక్కరి రక్తదానంతో మూడు జీవితాలను కాపాడొచ్చు





**కమలాపూర్ (హనుమకొండ), నేటిధాత్రి:**
కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ 52 వ పుట్టినరోజు సందర్భంగా గురువారం మండల బిజెపి శాఖ కమలాపూర్ ప్రభుత్వ దవాఖానలో రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన బిజెపి రాష్ట్ర నాయకులు హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి డాక్టర్ పెసరు విజయేంద్ర రెడ్డి మాట్లాడుతూ బండి సంజయ్ ప్రజాధరణ గల నాయకుడని, జాతీయస్థాయిలో గుర్తింపు సాధించాడని సాధారణ కార్యకర్త నుండి పార్లమెంట్ సభ్యుడిగా రెండోసారి గెలిచి మోడీ మంత్రి వర్గంలో కేంద్రమంత్రిగా నియామకం కావడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. ఆయన పుట్టినరోజు పురస్కరించుకొని కమలాపూర్‌లో రక్తదాన శిబిరం నిర్వహించడం సంతోషమని అన్ని దానాల కెల్లా రక్తదానం ముఖ్యమైనదని ఒకరు రక్తదానం చేయడం వల్ల ఆ సేకరించిన రక్తాన్ని వివిధ దశలో శుద్ధిచేసి, ప్లాస్మా సీరం వేరు చేయడం వల్ల ముగ్గురు ప్రాణాలను కాపాడిన వారు అవుతారని అన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన కార్యకర్తలు అభిమానులకు మండల ప్రజలకు అభినందనలు తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా బిజెపి నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల బిజెపి అధ్యక్ష కార్యదర్శులు అశోక్ రెడ్డి, భూపతి ప్రవీణ్ తో పాటు జిల్లా బిజెపి అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండి కోటేశ్వర్, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు కనుకుంట్ల అరవింద్, నాయకులు భోగి బిక్షపతి, జేరిపోతుల రమేష్, రత్నాకర్, రాజ్, మహమ్మద్, తిరుపతిరెడ్డి, నరేష్, రతన్, మేడిపల్లి రాజు, బ్రహ్మాచారి, రమేష్, రాజు, ప్రవీణ్, ప్రశాంత్, శ్రీనివాస్, సురేష్, సాంబయ్య, పుస్కూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్ షిప్‌లు విడుదల చేయాలి

- సైనిక్ స్కూల్ వరంగల్ జిల్లాకు ఏర్పాటు చేయాలి
- తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖకి వినతి పత్రం
- సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి కొండా సురేఖ

**హన్మకొండ, నేటిధాత్రి:**
అనంతరం విద్యార్థి నాయకులు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు దీడ్డి పార్థసారథి ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మరియు ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్ 7000 కోట్ల రూపాయలు విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాల్సిందిగా అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ రాకపోవడం వలన విద్యార్థులకు సకాలంలో సర్టిఫికెట్లు ఇవ్వలేకపోవడం వలన విద్యార్థులు విద్య దూరమయే పరిస్థితి నెలకొందని అన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాలలో, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలతో పాటు సొంత భవనాలు నిర్మించి విద్యార్థులకు నాణ్యత మైన విద్యను అందించే విధంగా చూడాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లాకు సైనిక్ స్కూల్ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వాన్ని కోరున విషయాన్ని విద్యార్థి సంఘాల నుండి స్వాగతిస్తున్నాం. అట్టి సైనిక్ స్కూల్ నిర్మాణం వరంగల్ జిల్లా ప్రాంతానికి కేటాయించి అర్హులైన ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులను ఆదుకోవాల్సిందిగా మంత్రి గారిని కోరారు. అదేవిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లా మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల కోఆర్డినేటర్ (ఆర్ సి ఓ) మనోహర్ రెడ్డి మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యల స్పందించకపోవడం మరియు కార్యాలయంలో అందుబాటులో ఉండకపోవడం విద్యార్థి సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాలేని పరిస్థితిలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్డీవో కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్ దగ్ధమైన విలువైన భూసేకరణ పత్రాలు




**భూపాలపల్లి , నేటిధాత్రి :** జయశంకర్ జిల్లా భూపాలపల్లి కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయంలో బుధవారం అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ జరిగింది ఈ ప్రమాదంలో బీరువాలో భద్రపరిచిన విలువైన పత్రాలు సుమారు 15 ఫైల్స్ భూ సేకరణ పత్రాలు దగ్నమయ్యాయి అర్ధరాత్రి జరిగిన ఘటనపై గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆర్డీవో కార్యాలయం సిబ్బంది ఫిర్యాదు చేశారు సాయంత్రం ఆర్డిఓ నహి తాసిల్దార్ శ్రీనివాస్ సమక్షంలో ట్రాన్స్కో అధికారులు పరిశీలించారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేయాలి


ప్రత్యేక అధికారి పరిశీలన



**శాయంపేట, నేటిధాత్రి:**
అమ్మ ఆదర్శ పాఠశాలల కింద ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు పనులను సకాలంలో పూర్తి చేయాలని ప్రత్యేక అధికారి మధ్రిమ ఆదేశించడం జరిగింది. శాయంపేట మండలం జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల పనులు పరిశీలించారు అమ్మ ఆదర్శ పాఠశాలలో అమ్మ ఆదర్శ పథకం కింద చేపట్టిన పనులు కొనసాగుట గూర్చి వివరాలను మరియు పూర్తయిన పనులు పరిశీలించారు. పనులు కాని దగ్గర వేగంగా పూర్తి చేయాలని నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫణి చంద్ర, స్కూల్ ఇంచార్జ్ హెచ్ఎం, ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై,ఎమ్మెల్యే పిఏ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని గెలిపించింది పీఏనా.. పాలకుర్తి ప్రజలా..
- రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీలకు రక్షణ కరువు
- ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్





**తొర్రూరు (డివిజన్), నేటిధాత్రి :**
అకారణంగా లంబాడీ యువకుడి పై చేయి చేసుకున్న తొర్రూరు ఎస్సై మరియు పాలకుర్తి ఎమ్మెల్యే పిఏ పై తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని భోజ్య తండా పరిధిలోని ఈదులకుంట తండాలో సురేష్ బాబును పరామర్శించారు సందర్భంగా భీమా నాయక్ మాట్లాడుతూ పోలీస్ ట్రైనింగ్‌లలో ఎక్కడైనా ప్రజలను కొట్టాలని,బండ బూతులు తిట్టాలని మీకు నేర్పించారా అని భీమా నాయక్ ప్రశ్నించారు. తొర్రూరు పట్టణం వెలికట్టకు చెందిన మాలోతు సురేష్ బాబు నాయక్ అనే యువకుడు విద్యార్థి ఉద్యమంలో పనిచేస్తూ, లంబాడి హక్కుల పోరాట సంఘంలో జిల్లా అధ్యక్షుడుగా పనిచేస్తున్నాడని, ఈ క్రమంలో రెండు రోజుల క్రితం సోషల్ మీడియాలో సురేష్ బాబు ఎమ్మెల్యే పిఏ ను సమస్యలపై ప్రశ్నించాడని,ఎమ్మెల్యే పిఏ నన్నే ప్రశ్నిస్తావా అంటూ ఎస్సై ముందే భయభ్రాంతులకు గురిచేసి, చెప్పరాని బూతులు తిడుతూ, నీ అంతు చూస్తా అంటూ బెదిరించడం జరిగిందని, ఈ విషయంపై ఎస్ఐ సురేష్ బాబును పోలీస్ స్టేషన్ కు పిలిపించి అకారణంగా దారుణంగా కొట్టడం జరిగిందని, నేను కొట్టినట్టు బయట చెప్తే నువ్వు మిగలవు అంటూ ఎస్సై బెదిరించడం జరిగిందని,అసలు కొట్టే హక్కు ఎస్ఐకి ఎవరు ఇచ్చారని, లంబాడీ యువకుడి పై చేయి చేసుకోవడమే కాకుండా, బండ బూతులు తిట్టాడని , తక్షణమే ఉన్నత పోలీసు అధికారులు స్పందించి ఆ ఎస్సై ను సస్పెండ్ చేసి ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దళిత గిరిజనులపై రక్షణ లేకుండా పోతుందని, దళిత ఎస్సై మరణం సంఘటన మరువక ముందే లంబాడీ యువకుడు పై చిత్రహింసలు మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ పిఎస్ పార్లమెంట్ ఇంఛార్జి రాందాస్ నాయక్,డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మంగిలాల్ నాయక్,జిల్లా నాయకులు శ్రీను నాయక్, సేవాలాల్ సేన పాలకుర్తి మండల అధ్యక్షులు ప్రవీణ్ నాయక్,ఎం సిపిఐ జిల్లా నాయకులు అరుణ్ నాయక్, ఎల్ఎస్ఓ జిల్లా నాయకులు శివవర్మ నాయక్,రాములు,రాజేందర్, రవీ,సరోజ,ధ్వలి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖను కలిసిన వేముల బ్రదర్స్



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖను గురువారం వరంగల్ '0' సీటీలోని క్యాంపు కార్యాలయంలో వేముల బ్రదర్స్ వేముల మహేందర్ గౌడ్, వేముల కిరణ్ గౌడ్ లు మర్యాదపూర్వకంగా కలిసి.. పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం వారు మంత్రి కొండా సురేఖకు తెలంగాణ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# భోగాపురం విమానాశ్రయంతో ఆర్థిక పురోగతి

## 2026 నాటికి తొలిదశ నిర్మాణాలు పూర్తి

- లక్షల మందికి ఉపాధి దక్కేలా ప్రణాళిక
- గత ప్రభుత్వ హయాంలో ఎయిరర్‌పోర్ట్, పోలవరం నిర్లక్ష్యం
- ఉత్తరాంధ్ర పర్యటనలో సిఎం చంద్రబాబు వెల్లడి



**భోగాపురం,నేటిధాత్రి:**
భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతం ఒక ఎకనామిక్ హబ్‌గా మారుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విహంగ వీక్షణం ద్వారా భోగాపురం విమానాశ్రయం ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'భోగాపురం వరకు బీచ్‌రోడ్ నిర్మాణం కూడా జరగాలన్నారు. పారిశ్రామికంగా ఎదిగేందుకు భోగాపురం ప్రాంతానికి మంచి అవకాశాలున్నాయి. నేను సీఎంగా ఉన్నప్పుడే అన్ని అనుమతులు వచ్చాయి. నేషనల్ హైవే నుంచి విమానాశ్రయానికి రోడ్ల కనెక్టివిటీ పెంచాలి. గత ప్రభుత్వ వైఖరి వల్ల అన్నీ మళ్లీ మొదటి నుంచి చేయాల్సి వస్తోందని అన్నారు. భోగాపురం విమానాశ్రయం ప్రారంభంలోనే 48లక్షల మంది ప్రయాణికులతో రన్ అయ్యే పరిస్థితి ఉంటుంది. ఉత్తరాంధ్ర యువత ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఎన్డీయే కూటమికి ఉత్తరాంధ్ర బ్రహ్మరథం పట్టింది. అండగా నిలిచిన ప్రజలకు ఏదైనా చేయాల్సి ఉంది. అందుకే జిల్లా పర్యటనల్లో మొదటగా ఉత్తరాంధ్రకు వచ్చాను. 2026 జూన్ నాటికి భోగాపురం విమానాశ్రయం తొలిదశ పూర్తి చేస్తాం. వేగంగా పూర్తి చేయించే బాధ్యత కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడిపై ఉందని చంద్రబాబు తెలిపారు. రాజకీయాల్లో విర్రవీగిన వారికి ప్రజలు తగిన శిక్ష వేశారని చురకలు అంటించారు. రాష్ట్రం నిలదొక్కుకోవడానికి తమ బాధ్యత తాము నిర్వహిస్తామని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారి ఉత్తరాంధ్రలో పర్యటించారు. . పోలవరం ఎడమకాలువ పనులను పరిశీలించడంతో పాటూ భోగాపురం ఎయిర్ పోర్టు పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వమే కాకుండా ప్రజలు కూడా అభివృద్ధికి సహకరించాలని కోరారు. విశాఖ స్టీల్స్ ప్రైవేటీకరణను తాను ఒప్పుకున్నామని చెబుతున్నారు.. అవన్నీ అబద్ధాలని అన్నారు. గతంలో వాజపేయి హయాంలోనే ప్రైవేటీకరణ చేస్తాన్నప్పుడు అడ్డుకున్నామని స్పష్టం చేశారు. ఈ సారి విశాఖ ప్రైవేటీకరణ జరగకుండా కాపడుతామన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులు 5 ఏళ్ల క్రితం ఎలా ఉన్నాయో ఇప్పుడు అలానే ఉన్నాయని చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పనులు జరగలేదని చంద్రబాబు విమర్శించారు. టీడీపీ హాయాంలో పోలవరం పనులు 72 శాతం పూర్తి చేస్తే.. జగన్ ప్రభుత్వం డయాఫ్రమ్ వాల్‌ని గోదావరిలో కలిపేసిందని ఆరోపించారు. జగన్ ప్రభుత్వ వైఫల్యంతోనే పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రమ్ వాల్, కాపర్ డ్యామ్స్ దెబ్బతిన్నాయని విమర్శించారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులు పూర్తి కావడానికి సమయం పడుతుందని.. అనకాపల్లి ప్రాంత రైతుల కోసం పురుషోత్తపట్నం లిఫ్ట్ పనులను వేగంగా పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. వెంటనే నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేయాలని అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు. సిఎం వెంట కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు, రాష్ట్రమంత్రులు అనిత, నిమమల రామానాయుడు, స్థానిక ఎమ్మెల్యేలు ఉన్నారు.

# వైకాపా పాలనతో రాష్ట్రం దివాలా



**అనకాపల్లి,నేటిధాత్రి:**
వైకాపా పాలనతో రాష్ట్రం మొత్తం దివాలా తీసిందని.. డబ్బుల్లేని పరిస్థితి నెలకొందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రధాని మోదీని కలిసి రాష్ట్ర పరిస్థితి వివరించినట్లు సీఎం తెలిపారు. భగవంతుడు ఇచ్చిన శక్తితో ప్రజల రుణం తీర్చుకుంటానని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజలు నిలవాలి.. రాష్ట్రం నిలదొక్కుకోవాలని ఆకాంక్షించారు. అరాచకాలు చేసే వ్యక్తిని ప్రజాకోర్టులో శిక్షించారన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనలో భాగంగా అనకాపల్లి జిల్లా దార్లపూడిలో పోలవరం ఎడమ కాలువను ఆయన పరిశీలించారు. అంతకుముందు దానికి సంబంధించిన ఫొటో ప్రదర్శనను తిలకించి అధికారులకు పలు సూచనలు చేశారు. కాలువను పరిశీలించిన అనంతరం అక్కడి ప్రజలను ఉద్దేశించి సీఎం మాట్లాడారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తిచేస్తే ఈ జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రం నిలదొక్కుకునేందుకు తన బాధ్యతను నెరవేరుస్తానని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును గోదావరిలో కలిపేశారు తెదేపా హయాంలోనే పోలవరం 72 శాతం పూర్తిచేశాం. గత ప్రభుత్వం ఆ ప్రాజెక్టును గోదావరిలో కలిపేసింది. పోలవరం ఎప్పుడు పూర్తవుతుందో చెప్పలేని పరిస్థితికి తీసుకొచ్చారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతితో ప్రతి ఎకరాకూ నీరందుతుంది. ఈ ప్రాజెక్టు పూర్తికి రూ.800 కోట్లు ఖర్చవుతుంది. దీని ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుంది. టెండర్లు పిలిచి వీలైనంత త్వరగా ప్రాజెక్టును పూర్తిచేస్తాం. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా 2500 క్యూసెక్కుల నీటిని తీసుకుని రావొచ్చు. గోదావరి జలాలు అనకాపల్లి జిల్లాకు రావాలి. ఈ జిల్లాకు సాగునీరందిస్తే నా జన్మ సార్థకం అవుతుందన్నారు. ఇకపోతే ఆర్థిక ఉగ్రవాదులు విశాఖను దోచుకున్నారని అన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు వంశధార వరకు వెళ్తుంది. గోదావరి, కృష్ణా, వంశధార, పెన్నా నదులను అనుసంధానం చేయాలి. దాంతో రాష్ట్రంలో కరవు లేకుండా చేస్తాం. అనకాపల్లి జిల్లాలో 3 చక్కెర కర్మాగారాలను పడకేసే పరిస్థితికి తీసుకొచ్చారు. రైతులకు న్యాయం చేయడం ఎన్డీయే కూటమి కర్తవ్యం. అబద్ధాలు చెప్పే నేతల వ్యాఖ్యలు ఎప్పటికప్పుడు ఖండించాలి. కరడుగట్టిన ఆర్థిక ఉగ్రవాదులు విశాఖను దోచుకున్నారు. ప్రజల భూములన్నీ కొట్టేయాలనుకున్నారు. ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుక పంపిణీ చేస్తున్నాం.. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని చంద్రబాబు వివరించా రు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ విషయంలో కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారాలు చేస్తున్నారని ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారి మాటలు నమ్మొద్దని ప్రజలకు సూచించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఎలా కాపాడుకోవాలో ఆలోచిస్తున్నామని.. తెలుగువారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పరిశ్రమ, ఆంధ్రుల హక్కు అని చెప్పి సాధించుకున్న ఫ్యాక్టరీని వదులుకునేది లేదని స్పష్టం చేశారు. అబద్ధాలు చెప్పే రాజకీయ పార్టీ అసత్య ప్రచారం తప్ప ఏమీ చేయలేదని మండిపడ్డారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు తాను ఒప్పుకొన్నాననే ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా గొర్రెపిల్ల, కుక్కపిల్ల కథను ఉద్ఘాటించారు. గొర్రెపిల్లను తీసుకెళ్తుంటే కుక్క పిల్లని తీసుకెళ్తున్నావంటూ ఒకరు అంటారని.. ఆ తర్వాత మరొకరు, ఇంకొకరు సైతం అలాగే అంటారని చెప్పారు. దీన్ని నమ్మిన గొర్రె పిల్లను తీసుకెళ్లే వ్యక్తి అది కుక్క పిల్లే అని నమ్మి వదిలేస్తే దాన్ని వారు కాజేస్తారని, వైసీపీ వాళ్లు సైతం ఇలాగే చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడతామని స్పష్టం చేశారు. ఆర్థిక ఉగ్రవాదులు విశాఖను దోచేశారని చంద్రబాబు మండిపడ్డారు. గోదావరి జలాలు అనకాపల్లి జిల్లాకు రావాలి. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు వంశధార వరకూ వెళ్తుంది. గోదావరి, కృష్ణా, వంశధార, పెన్నా నదులకు అనుసంధానం చేయాలి. దీంతో రాష్ట్రంలో కరువు అనేది ఉండదు. వైసీపీ హయాంలో అనకాపల్లి జిల్లాలో 3 చక్కెర కర్మాగారాలు పడకేసే పరిస్థితికి తీసుకొచ్చారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడమే కూటమి ప్రభుత్వ కర్తవ్యం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్నింటినీ నెరవేరుస్తాం.' అని సీఎం పేర్కొన్నారు. ఆయన వెంట హోంమంత్రి వంగలపూడి అనిత,జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపి సిఎం రమేశ్ , అధికారులు ఉన్నారు.



# విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై ఆందోళన వద్దు



**విశాఖపట్టణం,నేటిధాత్రి:**
విశాఖ స్టీల్ ప్లాంట్ దేశ ఆర్థికాభివృద్ధికి సహాయపడుతోందని కేంద్ర పరిశ్రమలు, ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి అన్నారు. విశాఖ పర్యటనకు వచ్చిన ఆయన.. గురువారం స్టీల్ ప్లాంట్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై అనేక మంది ఆధారపడి ఉన్నారన్నారు. దీన్ని రక్షించడం తమ బాధ్యత అని తెలిపారు. ప్లాంట్ మూతపడుతుందనే ఆందోళన వద్దన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో వంద శాతం సామర్థ్యంతో ఉత్పత్తి జరుగుతుందని కుమారస్వామి తెలిపారు. అంతకుముందు విశాఖ ఉక్కు పరిశ్రమలోని వివిధ విభాగాలను కేంద్రమంత్రి పరిశీలించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను రక్షించడం తమ బాధ్యత అని, ప్లాంట్ మూతపడు తుందనే ఆందోళన వద్దని మంత్రి కుమారస్వామి అన్నారు. ఉక్కు ఉత్పత్తి సహా అన్ని విభాగాలను పరిశీలించారు. ఆయా విభాగాల వివరాలను కేంద్ర మంత్రికి అధికారులు వివరించారు. ప్లాంట్ సందర్శన అనంతరం కుమార స్వామి మీడియాతో మాట్లాడారు. 'విశాఖ స్టీల్ ప్లాంట్ దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది. ఉక్కు పరిశ్రమపై అనేక మంది ఆధారపడి ఉన్నారు. ప్రజలు, సిబ్బంది ఎలాంటి ఆందోళనలు చెందొద్దు. ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో పరిశ్రమలో వంద శాతం సామర్థ్యంతో ఉత్పత్తి జరుగుతుందని కుమార స్వామి స్పష్టం చేశారు. ఇదిలావుంటే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటైజేషన్ అవ్వకూడదనే భావన అందరికీ ఉందని బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అన్నారు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామిని కలిసేందుకు స్టీల్ ఫాలాంట్ అడ్మిన్ బ్లాక్‌కు ఎమ్మెల్యే వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... స్టీల్ ప్లాంట్ ఉద్యోగాలకు భద్రత కల్పించి ఎంతోమంది ప్రాణత్యాగాలు చేసి స్టీల్ ప్లాంట్‌ను తీసుకొచ్చారని గుర్తుచేశారు. విశాఖ నుంచి ఆంధ్రప్రదేశ్ బీజేపీ తరఫున ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటైజేషన్ అవ్వకుండా మంచి భవిష్యత్తు స్టీల్ ప్లాంట్‌కి ఉండేటట్టు చూడవలసిందిగా తాము కూడా కోరామని తెలిపారు. ఎలక్షన్ ముందు కూడా కోరడం జరిగిందన్నారు. ఎలక్షన్ తర్వాత బీజేపీ పార్లమెంట్ సభ్యులు... కేంద్ర అధిష్టానానికి చెప్పామన్నారు. కేంద్ర సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్, కేంద్రమంత్రి కుమారస్వామి ప్లాంట్ విజిట్ చేసి మంచి నిర్ణయం తీసుకుంటారని నమ్మకం ఉందన్నారు. స్టీల్ ప్లాంట్‌కు అనేక రకాల ఆప్షన్స్ ఉన్నాయన్నారు. ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటే.. మన భవిష్యత్తు బాగుంటుంది, ఉద్యోగస్తులకు ఇబ్బంది లేకుండా ఉండాలనేది అందరి అభిప్రాయం' అని విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు.



# తిరుమలలో ఇక భక్తులదే రాజ్యం

**తిరుమల,నేటిధాత్రి:**
శ్రీవారి ఆస్తులకు పంగనామాలు పెట్టిన నయవంచకులు పోయారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇప్పుడు స్వామివారికి నిత్యం సేవ చేసే రాజ్యం వచ్చిందని చెప్పారు. గురువారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఆయన మాట్లాడారు. తన పుట్టినరోజు సందర్భంగా బండి సంజయ్ శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు స్వాగతం పలికి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ నేపథ్యంలో వైసీపీపై సంచలన వ్యాఖ్యలు చేశారు బండి. తిరుమలలో శ్రీవారి ఆస్తులకు పంగనామాలు పెట్టిన నయవంచకులు దిగిపోయారని అన్నారు. ఎర్రచందనం పేరుతో జాతీయ సంపదను పూర్తిగా కొల్లగొట్టారని మండిపడ్డారు. స్వామివారిని టచ్ చేశారు కాబట్టే ఘోరంగా ఓడిపోయారని అన్నారు. దేవుడి ఆస్తులను దోచుకొని తింటే ఎవ్వరికైనా ఇలాంటి గతే పడుతుందని అన్నారు. జగన్ హయాంలో టీటీడీ రాజకీయ నిరుద్యోగులకు పునరావాస కేంద్రంగా మారిందని బండి ఫైర్ అయ్యారు. ఎర్రచదనం దొంగలను వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. నయవంచ కులు పోయి, స్వామి వారికి నిత్యం సేవ చేసే సేవకులు వచ్చారని అన్నారు. ఏపీలో గత వైకాపా ప్రభుత్వ పాలకులు వీరప్పన్ వారసులని అభివర్ణించారు. ఎర్రచందనం పేరుతో జాతీయ సంపదను దోచుకున్నారు. ఆ డబ్బుతో రాజకీయాలను శాసించే స్థాయికి చేరుకున్నారు. ఎర్రచందనం దొంగలను వదిలిపెట్టేదే లేదని ఈ సందర్భంగా కేంద్రమంత్రి హెచ్చరించారు. గత అరాచక ప్రభుత్వంలో స్వామివారి నిధులను పక్కదారి పట్టించి తిరుమలను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారు. శేషాచలం కొండల్లో ఎర్రచందనం దోపిడీపై నివేదిక కోరతాం. దాని ఆధారంగా జాతీయ సంపదను దోచుకున్న వారిపై చర్యలు తీసుకుంటాం అని వెల్లడించారు. ఎర్రచందనం అక్రమ రవాణాపై గతంలోనే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, తిరుపతి భాజపా నాయకులు అనేక పోరాటాలు చేశారు. కొండ మీద అరాచక పాలన ముగిసింది. ఇన్నాళ్లు భక్తులు ఎదుర్కొన్న సమస్యలు తొలగి పరిస్థితులు చక్కబడ్డాయి. స్వామివారి ఆస్తుల పరిరక్షణకు పటిష్ఠ చర్యలు తీసుకుంటాం. నరేంద్ర మోదీ దేశాన్ని విశ్వగురువుగా చేసేందుకు కృషి చేస్తున్నారు. ఆయన సారథ్యంలో భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతోందని బండి సంజయ్ అన్నారు.

# రేషన్ దందాలో ఐపీఎస్‌లు



- రేషన్ బియ్యం అక్రమ తరలింపు
- బియ్యం పక్కదారి పట్టడంపై దర్యాప్తు
- ఐదుగురు ఐపీఎస్‌ల పాత్ర ఉంది
- మంత్రి నాదెండ్ల మనోహర్ సంచలన వ్యాఖ్యలు

**విజయవాడ,నేటిధాత్రి:**
రేషన్ బియ్యం అక్రమ తరలింపులో ఐదుగురు ఐపీఎస్‌ల పాత్ర ఉందని ఏపీ పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాకినాడలో 43,249 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం సీజ్ చేశామని తెలిపారు. పేదలకు అందాల్సిన బియ్యాన్ని పక్కదోవ పట్టించేవారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు ఇవ్వాల్సిన రూ.600 కోట్లు త్వరలో చెల్లిస్తామన్నారు. ధరల స్థిరీకరణపై రిటైల్ వర్తకులతో మంత్రి సమీక్షించారు. నిత్యావసర సరకులను రాయితీపై అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రజలకు రైతు బజార్లలో రాయితీపై నాణ్యమైన బియ్యం, కందిపప్పు పంపిణీ ప్రారంభించింది. విజయవాడ ఏపీఐఐసీ కాలనీలోని రైతు బజార్లో తొలి కౌంటర్‌ను మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, పౌరసరఫరాలశాఖ, కృష్ణా జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలతో సామాన్యులకు నిత్యావసర సరకులను రాయితీపై అందిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నా ప్రజల కష్టాలు తీర్చేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. హోల్ సేల్ దుకాణదారులు, రిటైల్ వర్తకులు సైతం 160 రూపాయలకే నాణ్యమైన కిలో కందిపప్పు, తక్కువ ధరకే బియ్యం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. రాబోయే రోజుల్లో పంచదార సహా పలు చిరుధాన్యాలనూ రైతు బజార్ల ద్వారా రాయితీపై పంపిణీ చేస్తామని తెలిపారు. ఒక్కొక్కరికి కిలో కందిపప్పు, 5 కిలోల బియ్యం చొప్పున అందిస్తామని, ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

# 500 కోట్లకు అంగీకారం



- తెలంగాణలో టెలి కమ్యూనికేషన్స్ పెట్టబడి
- 500 కోట్ల పెట్టుబడి పెట్టడానికి అంగీకారం
- మంత్రి శ్రీధర్ బాబుతో ప్రతినిధుల భేటీ

**హైదరాబాద్,నేటిధాత్రి:**
అమెరికా టెలి కమ్యూనికేషన్స్ దిగ్గజం మైక్రోలింక్ నెట్ వర్క్స రూ.500 కోట్ల పెట్టుబడితో తెలంగాణాలో తమ ఎలక్ట్రానిక్, ఇతర ఉత్పత్తుల కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. హైదరాబాద్ కు చెందిన పిఎస్ ఆర్ ఇండస్ట్రీస్ భాగస్వామ్యంతో మైక్రోలింక్ పరిశ్రల క్లస్టర్ ను ప్రారంభిస్తుందని తెలిపారు. గురువారం మైక్రోలింక్ గ్లోబల్ ప్రతినిధులు, భారతీయ భాగస్వామి 'పిఎస్ ఆర్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ శ్రీరంగారావు మంత్రితో సచివాలయంలో సమావేశమయ్యారు. వచ్చే మూడేళ్లలో రూ.500 కోట్ల పెట్టుబడితో ఎలక్ట్రానిక్, ఐటీ, నిర్మాణరంగ పరికరాలను ఉత్పత్తి చేస్తుందని శ్రీధర్ బాబు వివరించారు. రానున్న మూడేళ్లలో 700 మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. ఇటీవల తన అమెరికా పర్యటనలో మైక్రోలింక్ నెట్ వర్క్స యాజమాన్యంతో జరిపిన చర్చలు ఫలవంతం అయ్యాయని అన్నారు. అనంతరం తెలంగాణాలో పెట్టుబడులకు అంగీకరించిందని శ్రీధర్ బాబు తెలిపారు. డేటా ట్రాన్స్ మిషన్, నెట్ వర్కింగ్ కేబుల్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, మల్టీ లెవెల్ పార్కింగ్ మిషన్ల ఉత్పత్తిలో మైక్రోలింక్ నెట్ వర్క్స గ్లోబల్ లీడర్ గా ఉంది. ఇప్పుడా కంపెనీ పిఎస్ ఆర్ ఇండస్ట్రీస్ భాగస్వామ్యంతో పరిశ్రమలను ఏర్పాటు చేస్తుందని ఆయన తెలిపారు. తెలంగాణాలో నైపుణ్యం ఉన్న సిబ్బందికి కొరత లేదని వెల్లడించారు. సమావేశంలో పిఎస్ ఆర్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ శ్రీరంగారావు, డైరెక్టర్ నమ్యుత, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధర్మరాజు చక్రవరం, మైక్రోటెక్ గ్లోబల్ ప్రతినిధులు డా. డెనిస్ మొటావా , సియాన్ ఫిలిప్స్, జో జోగ్బి, అశోక్ పెర్సోత్తమ్ తదితరులు పాల్గొన్నారు.

# సరసమైన ధరలకు నిత్యావసర సరుకులు

- సామాన్యులకు అందుబాటులోకి బియ్యం,పప్పులు
- రాష్ట్ర వ్యాప్తంగా 284 ప్రత్యేక కౌంటర్ల ద్వారా విక్రయం
- త్వరలో చక్కెర, చిరు ధాన్యాలు అందించేందుకు చర్యలు
- పకడ్బందీగా ప్రజా పంపిణీ వ్యవస్థ అమలుకు కృషి
- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**విజయవాడ,నేటిధాత్రి:**
రాష్ట్రంలో సామాన్యులకు సరసమైన ధరల్లో నిత్యావసర సరుకులను అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషిచేస్తోందని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఇందులో భాగంగా బియ్యం, కందిపప్పు ను అందించేందుకు రైతుబజార్లలో 284 ప్రత్యేక కౌంటర్లను ప్రారంభించినట్లు మనోహర్ తెలిపారు. గురువారం విజయవాడ, ఏపీఐఐసీ కాలనీ రైతు బజార్లో మంత్రి నాదెండ్ల మనోహర్.. స్థానిక శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, పౌర సరఫరాల శాఖ కమిషనర్ సిద్దార్థ్ జైన్, డైరెక్టర్ వీరపాండ్యన్, మార్కెటింగ్ శాఖ కమిషనర్ జి.శేఖర్‌బాబు, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన, జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్ తదితరులతో కలిసి బియ్యం, కందిపప్పు ప్రత్యేక కౌంటర్‌ను ప్రారంభించారు. కిలో కందిపప్పు రూ. 160, కిలో బియ్యం రూ. 49, కిలో బియ్యం రూ. 48కే అందించే ఈ కౌంటర్ ద్వారా వినియోగదారులకు సరుకులను అందించారు. అనంతరం మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వివిధ సంక్షేమ పథకాలతో పాటు నిత్యావసర సరుకులను సరసమైన ధరల్లో సామాన్యులకు అందుబాటులో ఉంచేందుకు అధికారులు, రైస్ మిల్లర్లు, హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు తదితరుల సమష్టి భాగస్వామ్యంతో కృషిచేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న ధరల పెరుగుదల సమస్యను తమ కుటుంబ సమస్యగా భావించి, పరిష్కరించాల్సిన బాధ్యత వీరందరిపైనా ఉందన్నారు. నిత్యావసర సరుకుల ధరల స్థిరీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. బయట కిలో కందిపప్పు రూ. 181 ఉండటం వల్ల సామాన్యులు ఇబ్బందిపడుతున్నారని.. దీన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రమంతా ఒకే ధర అమలుకావాలనే ఉద్దేశంతో నిర్ణయం తీసుకోవడం జరిగిందని.. హోల్‌సేల్, రిటైల్ దుకాణాలు, సూపర్ మార్కెట్లు వంటి వాటిలో కూడా రూ. 160కే కిలో కందిపప్పును అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. త్వరలో ప్రత్యేక కౌంటర్ల ద్వారా చక్కెర, చిరుధాన్యాలు వంటివి కూడా అందించేందుకు కృషిచేస్తున్నామని.. వినియోగదారులు ఈ ప్రత్యేక కౌంటర్లను సద్వినియోగం చేసుకోవా లని కోరుతున్నట్లు తెలిపారు. రైతులతో పాటు వినియోగదారులకు కూడా లాభం చేకూరేలా పటిష్ట కార్యాచరణతో ముందుకెళ్తున్నామన్నారు. గత ప్రభుత్వం రైతులకు రూ. 1,600 కోట్లు బకాయిపెట్టి వెళ్లిందని.. రైతుల సంక్షేమాన్ని, క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రూ. 1000 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. మిగిలిన రూ. 600 కోట్లను త్వరలోనే అందించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థను ఎక్కడా ఎలాంటి అవినీతి లేకుండా లోటుపాట్లకు తావులేకుండా అమలుచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. పేదలకు చెందాల్సిన బియ్యం పక్కదారిపడితే చర్యలు తప్పవన్నారు. ఒక్క కాకినాడలోనే 43,249 మెట్రిక్ టన్నుల మేర బియ్యాన్ని సీజ్ చేయడం జరిగిందని.. సమగ్ర దర్యాప్తు నిర్వహించి, బాధ్యులపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. సామాన్యులకు అందాల్సిన సరుకులు వారికి సరైన విధంగా అందాల్సిందేనని మంత్రి మనోహర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో బీహెచ్ భవానీ శంకర్, పౌర సరఫరాల డీఎం జి.వెంకటేశ్వర్లు, మార్క్‌ఫెడ్ డీఎం కె.నాగమల్లిక, డీఎస్‌వో జి.మోహన్‌బాబు, లీగల్ మెట్రాలజీ అధికారి ఎ.కృష్ణచైతన్య, అగ్రీ ట్రేడ్ మార్కెటింగ్ అధికారి కె.మంగమ్మ, రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ గుమ్మడి వెంకటేశ్వరరావు, జిల్లా ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, మహాత్మా గాంధీ హోల్‌సేల్ కమర్షియల్ కాంప్లెక్స్ (గొల్లపూడి) ప్రెసిడెంట్ పరుచూరి నాగేశ్వరరావు, ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ స్టేట్ ప్రెసిడెంట్ భాస్కరరావు, జిల్లా ప్రెసిడెంట్ రవి, రైతుబజార్ ఎస్టేట్ ఆఫీసర్ కరుణాకర్, రైతులు, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.




# చూస్తూ ఊరుకోం

## 4 కోట్ల ప్రజల ఆస్తిని అదానీకి, అంబానీకి ఇస్తామంటే చూస్తూ ఊరుకోం.. కాంగ్రెస్ సర్కార్‌కు విద్యుత్ ఉద్యోగుల జేఏసీ హెచ్చరిక

**హైదరాబాద్,నేటిధాత్రి:**
ప్రజల ఆస్తి అయినా ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్, ట్రాన్స్‌కో, జెన్‌కో సంస్థలను ప్రయివేటు పరం చేస్తామనడం దారుణం అని విద్యుత్ ఉద్యోగుల జేఏసీ తీవ్రంగా మండిపడింది. విద్యుత్ సంస్థలను అదానీకి, అంబానీకి కట్టబెడుతామంటే ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌లోని 55 వేల మంది ఉద్యోగులు చూస్తూ ఊరుకోరని ఈ ప్రభుత్వాన్ని, యాజమాన్యాన్ని హెచ్చరిస్తున్నాం. పోరాటాలకు మేము సిద్ధంగా ఉన్నామని హెచ్చరించింది. హైదరాబాద్‌లోని ఎస్పీడీసీఎల్ కార్యాలయం ముందు విద్యుత్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు ధర్నా చేశారు.
ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులు మాట్లాడుతూ.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అదానీ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్‌లో ఉన్న సీఈవోలకు మధ్య జరిగిన ఒప్పందం ఏంటి..? దావోస్‌లో, ఢిల్లీలో జరిగిన ఒప్పందాలను బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. ఇదేదో రహస్య డాక్యుమెంట్ కాదు. ఇది పబ్లిక్ ప్రాపర్టీ. ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్, ట్రాన్స్‌కో, జెన్‌కో అయినా.. ప్రజల ఆస్తి. నాలుగు కోట్ల మంది కట్టిన కరెంట్ బిల్లులతో సంపాదించిన ఆస్తులు ఇవి. అలాంటి ఆస్తులను అదానీకి, అంబానీకి, ఇంకొకరికి ఇస్తామంటే.. ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌లోని 55 వేల మంది ఉద్యోగులు చూస్తూ ఊరుకోరని ఈ ప్రభుత్వాన్ని, యాజమాన్యాన్ని హెచ్చరిస్తున్నాం అని పేర్కొన్నారు.
ప్రభుత్వం ఏది చెబితే అది చేయడానికి మా ఉద్యోగులంతా సిద్ధంగా ఉన్నారు. మాకు రక్షణ కల్పించండి.. ఎంత పెద్ద వ్యక్తి ఇంటికి అయినా కరెంట్ కట్ చేసే సత్తా మా కార్మికులకు ఉంది. మీకు రాజకీయ అనుబంధాలు ఉంటే ఉండనివ్వండి. కానీ ప్రభుత్వ రంగ సంస్థ అయినా ఎస్పీడీసీఎల్‌ను, ఎన్పీడీసీఎల్‌ను ఎందుకు ప్రయివేటీకరణ చేస్తున్నారని ప్రశ్నిస్తున్నాం. ఈ హక్కు మీకు ఎవరు ఇచ్చారు..? ఇది పబ్లిక్ ప్రాపర్టీ కదా..? అని ప్రశ్నించారు.
ఇంత జరుగుతున్నా యాజమాన్యం ఏం చేస్తున్నట్టు..? చిన్న పొరపాటు జరిగితేనే మా ఉద్యోగులను మెమోలు జారీ చేస్తారు కదా..? మరి సంవత్సరానికి రూ. 500 కోట్ల నష్టం జరుగుతుందంటే.. మీరేం చేశారు. ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంది. వీటిపై ఎవరూ సమాధానం చెప్పరు. సౌత్ సర్కిల్ మీద దొంగ కరెంట్ అరికట్టడానికి, బిల్లులు వసూలు చేయడానికి మీరు ఒక ప్రణాళిక రూపొందించండి. మీరు రూపొందించే ప్రణాళికలో విద్యుత్ శాఖ మంత్రిని, ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సీఎండీలతో పాటు రిజిస్టర్డ్ యూనియన్ల అధ్యక్ష, కార్యదర్శులను, ఇంజినీర్లను భాగస్వామ్యం చేస్తూ ఒక కమిటీ వేయండి. సమగ్రంగా ఒక రిపోర్టు తయారు చేసి సమస్యను పరిష్కరించండి అని విద్యుత్ ఉద్యోగుల జేఏసీ డిమాండ్ చేసింది.

# ఎపిలో భారీగా ఐఏఎస్ అధికారులు బదిలీ

**అమరావతి,నేటిధాత్రి:**
ఆంధ్రప్రదేశ్‌లో భారీగా ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. 19 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరితో పాటు ఇద్దరు ఐపీఎస్ అధికారులు కూడా బదిలీ అయ్యారు. విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా హరీశ్ కుమార్ గుప్తా, హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా కుమార్ విశ్వజిత్ నియమితులయ్యారు. అటవీ, పర్యావరణ శాస్త్ర సాంకేతిక ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా జి.అనంతరాము నియమితులయ్యారు. ఆర్.పి. సిసోడియా– స్టాంపులు, రిజిస్ట్రేషన్లశాఖ కార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చారు. సీసీఎల్ఏ చీఫ్ కమిషనర్‌గా జి.జయలక్ష్మి బాధ్యతలు చేపట్టనున్నారు. ఆర్ అండ్ బీ ముఖ్యకార్యదర్శిగా కాంతిలాల్ దండే, పెట్టుబడులు మౌలిక సదుపాయాల కార్యదర్శిగా సురేశ్ కుమార్, గ్రామవార్డు సచివాలయం పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. జీఏడీ కార్యదర్శిగానూ సురేశ్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. సౌరభ్ గౌర్– ఐటీశాఖ, ఆర్టీజీఎస్ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారు. యువరాజ్– పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ కార్యదర్శిగా, హర్షవర్ధన్– మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శిగా, పి.భాస్కర్– వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ కార్యదర్శిగా, పి.భాస్కర్– ఈడబ్ల్యూఎస్, జీఏడీ సర్వీసెస్ అదనపు బాధ్యతలు అప్పగించారు. కె.కన్నబాబు– సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శిగా, గిరిజన సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్‌గానూ బాధ్యతలు అప్పగించారు. వినయ్‌చంద్– పర్యాటకశాఖ కార్యదర్శిగా, వివేక్ యాదవ్– యువజన సర్వీసులు, క్రీడలశాఖ కార్యదర్శిగా, సూర్యకుమారి– మహిళా, శిశుసంక్షేమం, దివ్యాంగుల సంక్షేమ కార్యదర్శిగా బదిలీ అయ్యారు. సి.శ్రీధర్– ఇండస్ట్రీస్ డైరెక్టర్‌గా, జె.నివాస్– ఆర్థికశాఖ అదనపు కార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చారు. విజయరామరాజు– పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. హిమాంశు శుక్లా– సమాచార, పౌర సంబంధాలశాఖ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఢిల్లీరావు– వ్యవసాయశాఖ డైరెక్టర్‌గా, వ్యవసాయశాఖ నుంచి హరికిరణ్‌ను బదిలీ అయ్యారు. గిరిజాశంకర్‌ను ఆర్థికశాఖ నుంచి రిలీవ్ చేశారు.


# సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్



- కేంద్ర బడ్జెట్‌లో ప్రతిపాదనలు పెట్టించండి
- కేంద్రమంత్రిగా ఈ అవకాశం ఉపయోగించండి
- గతంలో అనేకమార్లు విన్నవించినా ఫలించలేదు
- కేంద్రమంత్రి బండి సంజయ్‌కు కెటిఆర్ లేఖ

**హైదరాబాద్,నేటిధాత్రి:**
ఈసారి కేంద్ర బడ్జెట్‌లో సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్‌ను తీసుకుని రావాలని కోరుతూ కేంద్రమంత్రి బండి సంజజ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. అయితే రెండోసారి మీరు ఎంపీ కావటం, కేంద్రంలో కూడా మంత్రిగా పదవి దక్కటంతో సిరిసిల్ల నేతన్నలకు సేవ చేసేందుకు మీకిది సరైన సమయం అని గుర్తించండి అని తెలిపారు. పదేళ్లుగా ప్రతి బడ్జెట్‌లో కేంద్రం తెలంగాణకు మొండిచెయ్యి చూపిందని గుర్తు చేశారు. అనేకసార్లు పవర్‌లూమ్ క్లస్టర్ కోసం పదిసార్లు కేంద్రానికి లేఖలు, స్వయంగా కలిసి కేంద్ర మంత్రులకు విజ్ఞప్తి చేసిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. ఈ సారైనా సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్‌ను తెప్పించండి. కేంద్ర మంత్రిగా మీకు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోండి. ఈసారి కేంద్రబడ్జెట్‌లో సిరిసిల్లకు శుభవార్త అందేలా చూడాలని బండి సంజయ్‌ను కేటీఆర్ కోరారు. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కృషి చేయాలని కేటీఆర్ కోరారు. కేంద్రంలో బీజేపీ సారథ్యంలోని ప్రభుత్వమే అధికారంలో ఉన్నందున ప్రధాని మోదీని ఒప్పించి సిరిసిల్లా మెగా పవర్ లూమ్ క్లస్టర్‌ను తీసుకొచ్చే బాధ్యత తీసుకోవాలన్నారు. గత పదేళ్లుగా కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది, మీరు ఈ ప్రాంత ఎంపీగా ఐదేళ్ల క్రితం ఎన్నికయ్యారు కానీ నేతన్నలకు ప్రతిసారి నిరాశానే ఎదురైందన్నారు. గతంలో పదేళ్లుగా సిరిసిల్ల ప్రాంతానికి మెగా పవర్ లూమ్ క్లస్టర్‌ను తీసుకొచ్చేందుకు తాను ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ కేంద్రం నుంచి సరైన స్పందన రాలేదన్నారు. సుమారు పదిసార్లు కేంద్రంలో స్మృతి ఇరానీ, అరుణ్ జైట్లీ వంటి అనేక మంది మంత్రులను నేను స్వయంగా కలిసినా దక్కింది శూన్యం అన్నారు. బండి సంజయ్‌ను కూడా ఎన్నోసార్లు ఈ అంశంలో సహకారం అందించాలని కోరినప్పటికీ మీరు పట్టించుకోలేదని అన్నారు. ఈ సారి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న ఈ బ్జడెట్‌లో సిరిసిల్ల ప్రాంతానికి మెగా పవర్ లూమ్ కస్టర్‌ను ప్రకటించేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సిరిసిల్లలో మళ్లీ నేతన్నల ఆత్మహత్యలు మొదలయ్యాయని, ఉపాధి లేక ఇక్కడి కార్మికులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న సంగతి మీరు గుర్తించండన్నారు. గత ప్రభుత్వం నేతన్నల కోసం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ సర్కారు పాతరేయడంతో చేనేత రంగం మరోసారి పదేళ్ల తర్వాత సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. సిరిసిల్ల నేతన్నలను ఆదుకోవాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అనేక సార్లు కోరినా, ప్రభుత్వం పట్టించుకోవటం లేదని కేటీఅర్ ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులు కష్టాల్లో ఉన్న ఈ కీలక సమయంలో వారిని ఆదుకునే మంచి అవకాశం ఇప్పుడు కేంద్రం చేతుల్లో ఉందన్నారు. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేస్తే ఇక్కడి నేతన్నల కష్టాలు కొంత మేరకు తీరుతాయని, చేతినిండా పని దొరికి మళ్లీ ఆత్మహత్యలు లేని సిరిసిల్లను చూసే అవకాశం ఉంటుందన్నారు. క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన నైపుణ్యం కలిగిన కార్మికులు, వనరులు ఈ ప్రాంతంలో పుష్కలంగా ఉన్నాయని, నేతన్నలు, చేనేతలను ఆదుకోవటానికి గత పదేళ్లుగా కేంద్రం నుంచి ఎలాంటి సాయం అందకపోవటం దురదృష్టకరం, భాదకరమన్నారు. వనరులు లేని రాష్ట్రాలకు సైతం కేంద్రం అనేకరకాల ప్రాజెక్టులను మళ్లిస్తున్నందున, అన్నీ సానుకూలాంశాలున్న సిరిసిల్లాకు మేలు జరిగే దిశగా బండి సంజయ్ చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి బ్జడెట్‌కు ముందుకు ఈ అంశంలో కేంద్రానికి విజ్ఞప్తి చేసేవారమన్నారు. ఈ బ్జడెట్ పెట్టే నాటికే ఆర్థిక మంత్రిత్వ శాఖా మంత్రిని కలిసి సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ ప్రాధన్యతను, దాని వల్ల జరిగే లబ్దిని, వారి దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని కోరారు.
తెలంగాణ ప్రజలు ఎక్కువ మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్న మీ మాటలు నమ్మి మిమ్మల్ని గెలిపించారని, కానీ గత ఐదేళ్లలో కరీంనగర్‌కు గానీ సిరిసిల్ల నేతన్నలకుగానీ బండి సంజయ్ పదవీకాలంలో జరిగిన ప్రయోజనం ఏమీ లేదన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల ఎంపీలు మాత్రం తమ ప్రాంత ప్రయోజనాల కోసం కేంద్రంతో పోరాటం చేసి తమ ప్రాంతాలకు నిధులను, పరిశ్రమలను తరలించుకుపోతున్నారని, కనుక తెలంగాణ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని మన ప్రాంత ప్రయోజనాల కోసం కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ బడ్జెట్ లో కచ్చితంగా సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్ ప్రకటన చేయిస్తారని భావిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు.

# సన్నాసి ఎవరు..?



- రాహుల్ గాంధీనా..? రేవంత్ రెడ్డినా..? సూటిగా ప్రశ్నించిన కేటీఆర్
- కాంగ్రెస్ హామీనే.. నిరుద్యోగులు అడుగుతున్నారు
- అడ్డగోలుగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడు
- వీపులు పగలగొట్టడమే ప్రజా పాలనా..?
- ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని మాత్రం మర్చిపోరు : కేటీఆర్

**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
తెలంగాణలోని నిరుద్యోగులను, విద్యార్థులను అధికారం కోసం వాడుకున్న రాహుల్ గాంధీ సన్నాసా..? లేక రేవంత్ రెడ్డి సన్నాసా..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. విద్యార్థులను, నిరుద్యోగులను అవమానపరిచేలా మాట్లాడిన రేవంత్ రెడ్డి వారికి క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకుల సమావేశంలో రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. మెగా డీఎస్సీ అని చెప్పి కేవలం 6 వేల అదనపు పోస్టులతో డీఎస్సీ అభ్యర్థులను దగా చేశాడు. నేడు విద్యార్థులపై దాడులు చేస్తున్న పోలీసుల పేర్లు డైయిరీలో నమోదు చేస్తున్నారు. అధికారంలోకి వచ్చినాక వదిలిపెట్టం. ప్రజలపై దాడులు చేయడమే ప్రజాపాలనా అని కేటీఆర్ ప్రశ్నించారు.

### కాంగ్రెస్ హామీనే.. నిరుద్యోగులు అడుగుతున్నారు..

సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కూడా భరించలేని నిరంకుశ మనస్తత్వం కలిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. తమ విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులపైన పోలీసు దాడులు చేస్తూ దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాడు. రాహుల్ గాంధీతో సహా నిరుద్యోగులను ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ వాడుకుంది. జాబ్ క్యాలెండర్ పేరు చెప్పి దినపత్రికల్లో పెద్ద ఎత్తున ప్రకటనలు కూడా ఇచ్చారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన కాంగ్రెస్ హామీనే.. నిరుద్యోగులు, విద్యార్థులు అడుగుతున్నారు. నిరుద్యోగులందరికీ రాజకీయాలను రేవంత్ అంటగడుతున్నాడు అని కేటీఆర్ తెలిపారు.

### అడ్డగోలుగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడు..

ఆ రోజు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డితో సహా పలువురు నేతలను విద్యార్థులు కలిశారు. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్న మాతోపాటు, ఇతర పార్టీ నాయకులను కలుస్తున్నారు. ఉద్యోగాలను.. నోటిఫికేషన్లను అడిగితే వారిని అవమానపరిచేలా అడ్డగోలుగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడు. మరి విద్యార్థుల చుట్టు చేరి వారిని ఎన్నికల కోసం వాడుకున్న రేవంత్ రెడ్డి సన్నాసా..? లేక అప్పుడు వారిని కలిసిన రాహుల్ గాంధీ సన్నాసా..? రేవంత్ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

### వీపులు పగలగొట్టడమే ప్రజా పాలనా..?

ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న వారి.. తలలు పగలగొట్టడం.. వీపులు పగలగొట్టడమే ప్రజా పాలనా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. పాత అరాచకాల కాంగ్రెస్‌@% మోసపూరితంగా కొత్త రూపంలో వచ్చిందని ప్రజలు ఆరు నెలల్లోనే అర్థం చేసుకుంటున్నారు. ఇచ్చిన హామీలు పక్కకు వదిలేసి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను కూడా రద్దు చేస్తున్నారు. ఇదేమి అన్యాయమని అడిగిన వాళ్లందరిపైన కేసులు నమోదు చేస్తున్నారు. అధికారంలో లేనప్పుడు ప్రయివేటు విశ్వవిద్యాలయాలు వద్దన్న కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి రాగానే 7 కొత్త వాటికి అనుమతులు ఇచ్చిందని కేటీఆర్ గుర్తు చేశారు.

### ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని మాత్రం మర్చిపోరు..

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 50 వేల ఉద్యోగాలతోని మెగా డీఎస్సీ విడుదల చేయాలని రేవంత్ రెడ్డి మాట్లాడిండు, కానీ ఈనాడు మెగా డీఎస్సీ అనే మాట మరిచిపోయిండు. కానీ ఇప్పుడు కేవలం సుమారు 6000 ఉద్యోగాలు అదనంగా ఇచ్చి డీఎస్సీ పేరుతో యువకులను మోసం చేస్తుండు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్న ప్రతి ఒక్క తెలంగాణ యువకుడు తెలంగాణ కథానాయకుడిగా నిలబడిపోతారు. ఈరోజు విద్యార్థులపై దాడులతో చేస్తున్న గాయాలు మానిపోయినా, ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని మాత్రం మర్చిపోరు. తెలంగాణ పోలీసులు అధికారులు విద్యార్థుల పైన చేస్తున్న దాడులను విద్యార్థి నాయకులు తమ డైరీలో నమోదు చేసుకుంటున్నారు. విద్యార్థులపైన, ప్రజలపైన దాడులు చేస్తున్న పోలీస్ అధికారులను, మేము తిరిగి అధికారంలోకి వచ్చినంక వదిలిపెట్టం అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

### 1.62 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశాం..

పదేళ్ల మన ప్రభుత్వ హయాంలో లక్ష అరవై రెండు వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాము. మరో 40,000 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతూ ఉండే. అందులోంచి 30 వేల ఉద్యోగాల నియామక పత్రాలను రేవంత్ రెడ్డి ఇచ్చి మేమే ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకుంటున్నారు. విద్యార్థుల ఉద్యోగాల కోసం 95 శాతం స్థానిక రిజర్వేషన్లు కల్పించాం అని కేటీఆర్ గుర్తు చేశారు.

### విద్యార్థి నాయకుల పాత్ర కీలకం..

పార్టీ విద్యార్థి విభాగం నుంచి అనేకమంది నాయకులను, ప్రజాప్రతినిధులుగా, చైర్మన్లుగా, మేయర్లుగా, జిల్లా స్థాయి అధ్యక్షులుగా అనేకమందిని పార్టీ తయారు చేసుకోగలిగింది. అధికారంలో ఉన్నప్పటి కంటే ప్రతిపక్షంలో ఉన్నప్పుడే విద్యార్థి నాయకుల పాత్ర కీలకమవుతుంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడగలిగే అవకాశం కలుగుతుంది. ప్రభుత్వ అన్యాయాలను అక్రమాలను ఎండగట్టవచ్చు. రాజకీయ నాయకులుగా ఎదిగేందుకు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎక్కువ అవకాశం ఉంటుంది.
నిజాయితీపరులు, దమ్మున్న నాయకులు వందలు, వేలమంది బీఆర్ఎస్ పార్టీకి ఆస్తిగా ఉన్నారు. 2009 నుంచి 2014 దాకా తెలంగాణ కోసం విద్యార్థులు చేసిన గొప్ప ఉద్యమ స్ఫూర్తిని పోరాటాలను ఇప్పటి విద్యార్థులకు చెప్పేలా చేయాలి. విద్యారంగంలో జరిగే ప్రతి అన్యాయం దగ్గర విద్యార్థి విభాగం ఆందోళన ఉండాలని కేటీఆర్ సూచించారు.

# అదుపుతప్పిన శాంతిభద్రతలు

- కుప్పకూలుతున్న రియల్ రంగం
- పాతకశీర్షికల్లో వార్తలు వస్తున్నా లేని చలనం
- రేవంత్ ప్రభుత్వంపై కెటిఆర్ ఆగ్రహం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
ఈ మహానగరానికి ఏమైంది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. రియల్ రంగం కుప్పకూలిపోతుండగా, శాంతిభద్రతలు అదుపు తప్పాయని అన్నారు. ప్రముఖ పత్రికలు కూడా ఈ నగరానికి ఏమైందని ప్రముఖంగా వార్తలు రాస్తున్నాయంటే నగరంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపుతప్పాయని అర్థమని వివరించారు. పరిపాలనా అనుభవం లేని నాయకత్వం ఎలా ఉంటుందో హైదరాబాద్ నుంచి తెలంగాణ పల్లెటూరు వరకూ అంతటా కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. 'బ్రాండ్ హైదరాబాద్' ఎందుకు మసక బారుతోంది. విశ్వనగరంగా ఎదుగుతున్న వేళ.. ఎందుకింత కళ కోల్పోతోందని సగటు హైదరాబాదీకి అనిపిస్తుందని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ ను ప్రేమించే ప్రతిఒక్కరిలో ఇదే ఆవేదన ఉందని తెలిపారు. పదేళ్ల ప్రశాంతంగా ఉన్న నగరంలో వరుస హత్యలు.. అంతరాష్ట్ర ముఠాలు పెరిగిపోతున్నాయని, పేట్రేగిపోతున్న అన్నారు. రాజధాని హైదరాబాద్‌లో శాంతి లేదని.. నగర ప్రజల జీవితాలకు భద్రత లేదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం గారు స్వయంగా పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్ కు వస్తున్నా.. పోలీసింగ్‌పై కమాండ్ ఏది అని ప్రశ్నించారు. క్షీణిస్తున్న శాంతిభద్రతలపై కంట్రోల్ ఏది అని నిలదీశారు. ఓవైపు.. కుప్పకూలిన రియల్ ఎస్టేట్ రంగం.. పరిపాలనా వైఫల్యాన్ని వేలెత్తి చూపుతోందని తెలిపారు. మరోవైపు.. పడగవిప్పిన హత్యల సంస్కృతి.. ప్రతి



కుటుంబంలో వణుకు పుట్టిస్తోందన్నారు. ఇంకోవైపు.. తరలిపోతున్న పెట్టుబడుల పర్వం.. యువత ఉపాధి అవకాశాల్ని దెబ్బతీస్తోందని చెప్పారు. కాంగ్రెస్ పవర్ లోకి రాగానే గడియ గడియకు ఏమిటీ.. పవర్ కట్ అని కేటీఆర్ ప్రశ్నించారు. సేఫ్ సిటీగా ఉన్న మహానగరంలో క్రైమ్ రేట్ ఎందుకు పెరిగిపోతుందని నిలదీశారు. ఇదేనా మీరు తెస్తానన్న మార్పు అని మండిపడ్డారు. విశ్వనగరంగా తీర్చిదిద్దడానికి.. పదేళ్లు కష్టపడి పునాదులు వేస్తే.. అధికారంలోకి రాగానే ఆగం చేస్తే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచంతో పోటీపడే నగరంగా ఎదుగుతున్న హైదరాబాద్ ప్రగతికి అర్ధాంతరంగా బ్రేకులు వేస్తే ఎలా ?? దేశ రాజధాని చుట్టూ.. రాజకీయ చక్కర్లు కొట్టడంపై ఉన్న శ్రద్ధ.. చిక్కుల్లో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్ర రాజధానిపై లేకపోతే ఎలా ?? అని మండిపడ్డారు. హైదరాబాద్ అంటే.. కేవలం రాజధాని కాదు. .తెలంగాణ ఎకనమిక్ ఇంజన్ అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇకనైనా.. కాంగ్రెస్ సర్కారు మేల్కొనకపోతే.. మన హైదరాబాద్ దెబ్బతింటే.. యావత్ దేశానికి కూడా నష్టమని కెటిఆర్ తెలిపారు.


# అధికార పార్టీ నాయకుల చెప్పులు మోసే ప్రయత్నంలో పోలీసులు..




- రాష్ట్రంలో వరంగల్ జిల్లాలో లా అండ్ ఆర్డర్ అట్టర్ ఫ్లాప్..
- సొంత మండల గిరిజన కుటుంబ ముఖం చూడని నర్సంపేట ఎమ్మెల్యే.
- కొత్త డిజిపి స్పందించి ఉన్మాదిని కఠినంగా శిక్షించాలి.
- రాష్ట్రంలో చదువుకున్న అమ్మాయిలు, తల్లిదండ్రులకు రక్షణ లేదు.
- సీఎం రేవంత్ ప్రమాణ స్వీకార ముహూర్తం పుణ్యమని రాష్ట్రంలో విచిత్రమైన కుగుత్సాహక ఘటనలు.
- నర్సంపేటలో లా అండ్ ఆర్డర్ విఫలంతో రోజుకో హత్యలు.
- కుటుంబ సభ్యులకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే పెద్ది డిమాండ్

నర్సంపేట, నేటిధాత్రి:
కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన నాటినుండి రాష్ట్రంలో పోలీసులు కేవలం అధికార పార్టీ నాయకుల చెప్పులు మోసే ప్రయత్నం మాత్రమే చేస్తున్నారే తప్ప లా అండ్ ఆర్డర్ ను మెయింటెనెన్స్ చేయడం లేదని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, రాష్ట్ర మాజీ సివిల్ సప్లై చైర్మన్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేట శివారు పదహారుచింతలతండాలో బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గుండెంగ గ్రామానికి చెందిన మేకల నాగరాజు ఆలియాస్ బన్నీ అనే ఒక ప్రేమోన్మాది ప్రియురాలు తనకు దక్కలేదని భావించి కుటుంబ సభ్యులను మొత్తం హత్య చేసేందుకు వారి ఇంటిపై దాడి చేసి యువతి తల్లిదండ్రులను బానోతు శ్రీనివాస్ సుగుణ దంపతులను వేట కొడవలితో విచక్షణారహితంగా నరికి చంపాడు. అలాగే యువతి దీపికతో పాటు ఆమె తమ్ముడు మదన్ లాల్ అదే వేట కొడవలితో నరికేందుకు ప్రయత్నించగా తీవ్ర గాయాలతో తప్పించుకున్నారు. ఈ ఘటన పట్ల గిరిజన సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదుట సుమారు మూడు గంటల పాటు భారీ ధర్నా ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆందోళన కార్యక్రమానికి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నేడు తెలంగాణ రాష్ట్రంలో చదువుకున్న అమ్మాయిలకు వారి తల్లిదండ్రులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ప్రేమున్మాది కుటుంబం మొత్తం చంపాలని ప్లాన్ ప్రకారం వస్తే యువతీ తల్లిదండ్రులు ఇద్దరు హత్యకు గురికాగ యువతి ఆమె తమ్ముడు తప్పించుకున్నారన్నారు. నర్సంపేట డివిజన్లో ఇంత ఘోరమైన సంఘటన జరిగినప్పటికీ ప్రభుత్వం నుండి ఏ ఒక్కరు రాకపోవడం శోచనీయమన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఏ ముహూర్తాన ప్రమాణస్వీకారం చేశారు తెలవదు కానీ రాష్ట్రంలో విచిత్రమైన జుగుత్సహకమైన ఘటనలు జరుగుతున్నాయని ఎద్దేవా చేశారు. ఇటీవల నర్సంపేట నియోజకవర్గ వేదికగా ఎస్సై ఆత్మహత్య చేసుకుంటే ఆయన శవాన్ని ఆ దళిత కుటుంబం రోడ్డుపైన పెట్టి తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని అర్జించే దృష్టికి కాంగ్రెస్ ప్రభుత్వంలో వచ్చిందని ఆరోపించారు. ఆ సంఘటన మరువకముందే నర్సంపేట పట్టణంలో మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వకపోతే మర్డర్ చేసి బావిలో వేసిన సంఘటన చూశామని, నేడు గిరిజన కుటుంబ హత్యల సంఘటనలు నర్సంపేట డివిజన్ లో చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు అలా అండ్ ఆర్డర్ పూర్తిగా అట్టర్ ఫ్లాప్ అధికార పార్టీ నాయకుల చెప్పులు మోసే ప్రయత్నం పోలీసులు చేస్తున్నారే తప్ప మెయింటినెన్స్ చేయడం లేదని పెద్ది ఆరోపించారు. రాష్ట్రంలో సీఎం పాలన మంత్రుల పనితీరు నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి తన సొంత మండలంలో జరిగిన సంఘటన పట్ల స్పందించకపోవడం పట్ల ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. కిరాతకంగా హత్యలు చేసిన నిందితునిపై అన్ని చట్టాలు పెట్టి కఠినంగా శిక్షించాలని నూతనంగా నియమితులైన డిజిపి జితేందర్ కు పెద్ది విజ్ఞప్తి చేశారు. నిందితుడు బెయిల్ పై వచ్చి గాయాలపాలై చికిత్స పొందుతున్న యువతి, ఆమె తమ్ముడికి ప్రాణాపాయం ఉన్నందున ఇద్దరికీ ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించి పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాలని డిజిపిని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు.

# కాంగీయుల పాలనను ప్రజలే మట్టుబెడుతారు




- ప్రభుత్వ ఉద్యోగులు జీతాల్లేక అరిగోస పడుతున్నారు
- ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతాలు రాక సిబిల్ స్కోర్‌తో ఇబ్బందులు
- కాంగ్రెస్ ప్రభుత్వం ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నప్పటికీ, ఆచరణలో మాత్రం సాధ్యపడటం లేదు.
- ప్రభుత్వం వెంటనే స్పందించి వేతనాలను విడుదల చేయాలి : ఆర్ఎస్పీ

**హైదరాబాద్,నేటిధాత్రి:**
రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు జీతాల్లేక అరిగోస పడుతున్నారు. ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నప్పటికీ, ఆచరణలో మాత్రం సాధ్యపడటం లేదు. ఈ విషయాన్ని ప్రభుత్వ ఉద్యోగులే స్వయానా చెబుతున్నారు. ఇదే అంశంపై బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్ వేదికగా స్పందించారు.
ఒకటో తారీఖున ఉద్యోగులకు జీతాలు వేస్తున్నామని వేదికలపై ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చుడు కాదు సీఎం రేవంత్ రెడ్డి.. ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతాలు రాక సిబిల్ స్కోర్‌తో ఇబ్బందులు పడుతున్నారు. ఔట్ సోర్సింగ్/కాంట్రాక్టు ఉద్యోగులకైతే గత 8 నెలలుగా జీతాలు ఇవ్వలేదు. నిరుద్యోగుల ఆవేదనను లెక్క చేయడం లేదు. చేతగాని నిరంకుశ కాంగీయుల పాలనను ప్రజలే మట్టుబెట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

### 10వ తారీఖు వచ్చినా జీతాలు పడలేదు

జూలైలో 10వ తేదీ గడిచినా ఇప్పటికీ వేతనాలు వేయలేదని సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్ని సొసైటీల్లో ముందుగానే వేతనాలను చెల్లిస్తున్నా, తమ సొసైటీలో మాత్రం ప్రతి నెలా ఇదే పరిస్థితి నెలకొన్నదని వాపోతున్నారు. సొసైటీ ఉన్నతాధికారుల అలసత్వం వల్లే ఇదంతా జరుగుతున్నదని మండిపడుతున్నారు. వేతనాలను ఒక నిర్ణీత తేదీ లేకుండా ప్రతి నెలా ఏదో ఒక తేదీన వేస్తున్నారని, ఫలితంగా సిబిల్ స్కోర్‌పై తీవ్ర ప్రభావం పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వేతనాలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.




# నేరగాళ్లకు కొత్త ముఖాలు


## ప్లాస్టిక్ సర్జరీతో రూపం మార్పు.. ఫిలిప్పీన్స్ దవాఖానల్లో దందా

**మనీలా, నేటిధాత్రి:**
పోలీసుల కళ్లుగప్పి తప్పించుకునేందుకు నేరగాళ్లు వేషాలు మార్చడం కామన్. ఫిలిప్పీన్స్‌లో మాత్రం నేరగాళ్లు తప్పించుకునేందుకు కొత్త ఎత్తులు వేస్తున్నారు. ఏకంగా ప్లాస్టిక్ సర్జరీ చేయించుకొని గుర్తుపట్టకుండా ముఖాలనే మార్చేసుకుంటున్నారు. ఇందుకోసం ఇక్కడ అక్రమ దవాఖానలు కూడా వెలిశాయి. తాజాగా రాజధాని మనీలాతో పాటు పాసే నగరంలో ఇలాంటి రెండు దవాఖానలను పోలీసులు గుర్తించారు. అక్రమంగా ప్లాస్టిక్ సర్జరీలు చేస్తున్న వియత్నాంకు చెందిన ఇద్దరు, చైనాకు చెందిన వైద్యుడిని అరెస్టు చేశారు. నేరగాళ్ల ముఖాన్ని వీటిల్లో పూర్తిగా మార్చేస్తున్నారు. హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేస్తున్నారు. కొత్త దంతాలు అమర్చుతున్నారు. చర్మం కూడా తెల్లగా మార్చేందుకు అధునాతన సాంకేతికతను వినియోగిస్తున్నారు. వివిధ నేరాలకు పాల్పడి తప్పించుకున్న వారు, అక్రమంగా ఆన్‌లైన్ క్యాసినోలు, జూదం నిర్వహించే వారు వీటిల్లో ప్లాస్టిక్ సర్జరీలు చేయించుకుంటున్నారని పోలీసులు చెప్తున్నారు.



### పరిశోధనలకు నేరస్థుడి మెదడు

న్యూయార్క్, జూలై 10: అమెరికాలోని ఓ కోర్టులో నేరస్థుడు, బాధితుడి మధ్య రాజీ కోసం ఒక ప్రత్యేకమైన ప్రతిపాదన వచ్చింది. పరిశోధనలకు తన మెదడును ఇచ్చేందుకు ఓ నేరస్థుడు కోర్టులో అంగీకరించాడు. ఫ్లోరిడాలోని పార్క్‌లాండ్ ప్రాంతంలోని మర్జోరీ స్టోన్‌మాన్ డగ్లస్ హై స్కూల్‌లో 2018 ఫిబ్రవరి 14న నికోలస్ క్రూజ్ అనే వ్యక్తి విచ్చలవిడిగా కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో 17 మంది విద్యార్థులు, పాఠశాల సిబ్బంది మరణించారు. నికోలస్ క్రూజ్‌కు యావజ్జీవ కారాగార శిక్ష పడటంతో జైలు జీవితం అనుభవిస్తున్నాడు. ఈ ఘటనలో ఆంటోని బోర్గస్(21) అనే వ్యక్తి గాయాలతో బయటపడ్డాడు. ప్రస్తుతం ఈ కేసు కోర్టులో విచారణ జరుగుతుండగా బాధితుడు ఆంటోని బోర్గస్ తరపు న్యాయవాది అలెక్ట్ అర్రేజా ఒక ప్రతిపాదన చేశాడు. 17 మంది మరణానికి కారణమైన నికోలస్ మెదడులో ఏదో సమస్య ఉండొచ్చని, ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో జరగకుండా ఉండేందుకు అదేంటో శాస్త్రవేత్తలు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు గాను పరిశోధనకు తన మెదడు ఇచ్చేందుకు నికోలస్ అంగీకరించాడు.




## నీట్– యూజీపై విచారణను ఈ నెల 18 వాయిదా వేసిన 'సుప్రీం..!

**దేస్క్, నేటిధాత్రి:** నీట్–యూజీ పరీక్షల్లో అవకతవకలపై దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం గురువారం విచారణ జరిపింది. కేసు విచారణను ఈ నెల 18వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు సీజేఐ ధర్మాసనం పేర్కొంది. కేంద్రం, ఎన్‌టీఏ దాఖలు చేసిన అఫిడవిట్లను సుప్రీంకోర్టు స్వీకరించింది. ఈ కేసులో వాదనలు జరిగే ముందు అఫిడవిట్లను పరిశీలించాల్సి ఉండడంతో సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణను గురవారానికి వాయిదా వేసింది. కేంద్రం, ఎన్‌టీఏ దాఖలు చేసిన అఫిడవిట్లపై పిటిషనర్లు స్పందనను దాఖలు చేయాల్సి ఉండగా.. విచారణను వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నది. ఐఐటీ మద్రాస్ డేటా అనలిటిక్స్ నివేదిక ఆధారంగా అవకతవకలు జరిగినట్లుగా, అసాధారణంగా అభ్యర్థులెవరికీ మార్కులు రాలేదని కేంద్రం అఫిడవిట్‌లో పేర్కొంది. టెలిగ్రామ్ యాప్‌లో నీట్ పేపర్ ఫొటోలను చూపించే వీడియో నకిలీదని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి సర్వోన్నత న్యాయసానికి తెలిపింది.



## బద్రీనాథ్ హైవే క్లోజ్ చిక్కుకుపోయిన 2 వేల మంది యాత్రికులు

**దేస్క్, నేటిధాత్రి:**
ఉత్తరాది రాష్ట్రాలను గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. వర్షాలకు ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడుతుండటంతో కొండ రాష్ట్రాల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం ఉత్తరాఖండ్‌ను వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఈ వర్షాలకు ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడుతున్నాయి. దీంతో ముందు జాగ్రత్త చర్యగా అధికారులు 260కి పైగా రోడ్లు మూసివేశారు. చమోలి జిల్లాలో బుధవారం బద్రీనాథ్ యాత్రాస్థలిని కలిపే జాతీయ రహదారి పై భారీగా కొండ చరియలు విరిగిపడ్డారు. దీంతో ఆ రహదారిని కూడా అధికారులు మూసివేశారు. సుమారు 48 గంటల పాటు ఈ రోడ్డును మూసివేస్తున్నట్లు ప్రకటించారు. హైవే మూసివేతతో బద్రీనాథ్, జోషిమఠ్, నీతి, మన, తపోవన్, మలారి, లత, రాయిని, పాండుకేశ్వర్, హేమకుండ్ సాహిబ్‌లతో కనెక్టివిటీ తెగిపోయింది. సుమారు 2,000 మంది యాత్రికులు హైవేపై చిక్కుకుపోయారు. రహదారిని క్లియర్ చేసేందుకు బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ అధికారులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. సుమారు 241 ఎక్స్‌కవేటర్లను అక్కడ మోహరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు జిల్లాల్లో భారీ వర్షాల హెచ్చరికల దృష్ట్యా ఛార్‌దామ్ యాత్రికులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## భగవద్గీతపై ప్రమాణం చేసిన ఎంపీ శివానీ

**లండన్, నేటిధాత్రి:**
బ్రిటన్ పార్లమెంట్‌లో భగవద్గీతపై ప్రమాణం చేశారు ఎంపీ శివానీ భారతీయ సంతతికి చెందిన 29 ఏళ్ల ఆ మహిళ.. లీసెస్టర్ ఈస్ట్ స్థానం నుంచి పార్లమెంట్‌కు ఇటీవల ఎంపికయ్యారు. లండన్ మాజీ డిప్యూటీ మేయర్ రాజేశ్ అగర్వాల్‌పై ఆమె విజయం సాధించారు. లీసెస్టర్ ఈస్ట్ స్థానం వాస్తవానికి లేబర్ పార్టీకి కీలకమైంది. కానీ 37 ఏళ్లలో తొలిసారి టోరీ పార్టీ ఆ స్థానాన్ని కైవసం చేసుకున్నది. పమాణ స్వీకారం వేళ బ్రిటీష్ పార్లమెంట్‌లో ఎంపీ శివానీ.. భగవద్గీతపై ప్రమాణం చేశారు. లీసెస్టర్ ఈస్ట్‌కు ప్రాతినిధ్యం వహించడం గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పిన ఆమె.. బ్రిటన్ చక్రవర్తి ఆదేశాల ప్రకారం నడుచుకోనున్నట్లు ఆమె గీతపై ప్రమాణం చేశారు. తన సోషల్ మీడియా అకౌంట్‌లో ఆమె ఓ పోస్టు




కూడా చేశారు. జూలై 4వ తేదీన జరిగిన ఎన్నికల్లో హౌజ్ ఆఫ్ కామన్స్ తరపున ఎంపీ శివానీ రాజా ఎన్నికయ్యారు. మొత్తం 27 మంది భారతీయ సంతతి ఎంపీలు హౌజ్ ఆఫ్ కామన్స్‌లో ఉన్నారు. శివానీ రాజా .. గుజరాతీ మూలాలు ఉన్న వ్యక్తి. ఆమెది దయూ. 1970 దశకంలో ఆమె పేరెంట్స్ కెన్యా నుంచి లీసెస్టర్‌కు వలసవెళ్లారు. డీ మాంట్‌ఫోర్ట్ యూనివర్సిటీ నుంచి ఫార్మసీ, కాస్మటిక్ సైన్స్ పూర్తి చేసిందామె. ఇంగ్లండ్‌లోని అనేక కాస్మటిక్స్ బ్రాండ్స్ కంపెనీల్లో చేసింది.

## కర్నాటకలో 9 జిల్లాల్లో లోకాయుక్త అధికారుల సోదాలు




## ల్యాండ్ అవుతుండగా

### సౌదీ ఎయిర్‌లైన్స్ విమానంలో మంటలు, పొగలు




**ఇస్లామాబాద్, నేటిధాత్రి:**
ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ అవుతుండగా సౌదీ ఎయిర్‌లైన్స్ విమానం నుంచి మంటలు, పొగలు వెలువడ్డాయి. దీంతో ఎమర్జెన్సీ ద్వారం ద్వారా ప్రయాణికులను కిందకు దించారు. ఆ విమానంలోని ప్రయాణికులు, సిబ్బంది క్షేమంగా బయటపడ్డారు. పాకిస్థాన్‌లో ఈ సంఘటన జరిగింది. 297 మందితో ప్రయాణించిన సౌదీ ఎయిర్‌లైన్స్ విమానం గురువారం పాకిస్థాన్‌లోని పెషావర్ విమానాశ్రయంలో ల్యాండ్ అవుతుండగా మంటలు చెలరేగాయి. రియాద్ నుంచి పెషావర్ చేరుకున్న ఆ విమానం ల్యాండింగ్ గేర్‌లో సమస్య తలెత్తింది. దీంతో ఒక టైర్ నుంచి పొగలు వ్యాపించాయి. కాగా, దీనిని గమనించిన ఏటీసీ సిబ్బంది పైలట్‌ను అప్రమత్తం చేశారు. ఆ విమానాన్ని వెంటనే రన్‌వే వద్ద నిలిపివేశారు. ఎమర్జెన్సీ డోర్ ద్వారా ప్రయాణికులను కిందకు దించారు. 276 మంది ప్రయాణికులు, 21 మంది సిబ్బంది క్షేమంగా బయటపడ్డారు. విమానం వద్దకు చేరుకున్న ఫైర్ సిబ్బంది పొగలను నియంత్రించారు. ఈ సంఘటనను సౌదీ ఎయిర్‌లైన్స్ ధృవీకరించింది. విమానం ఎమర్జెన్సీ డోర్ నుంచి ప్రయాణికులు దిగుతున్న వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## పోలాండ్ బొగ్గు గనిలో ప్రమాదం.


**వార్సా, నేటిధాత్రి:**
పోలాండ్‌లో ఉన్న బొగ్గు గనిలో ప్రమాదం జరిగింది. గనిలో పనిచేస్తున్న పది మంది కార్మికులు గాయపడ్డారు. డజన్ల సంఖ్యలో మిస్సైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. శక్తివంతంగా భూమి కంపించడంతో.. సుమారు 1200 మీటర్ల లోతులో ఉన్న రుడల్టోవీ బొగ్గు గనిలో ప్రమాదం జరిగింది. అయితే ఏ కారణం చేత భారీ కంపం వచ్చిందో ఇంకా స్పష్టంగా తెలియదు. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 8 గంటలకు ప్రమాదం జరిగినట్లు పోలాండ్ కోల్ మైనింగ్ గ్రూపు ప్రతినిధి అలెగ్జాండ్రా విసోకా సింబిగా తెలిపారు. కొందర్ని పైకి తీసుకువచ్చామని, ఇంకా కొంత మంది వద్దకు రెస్క్యూ బృందం వెళ్తోందన్నారు. ప్రమాద సమయంలో బొగ్గు గనిలో 68 మైనర్లు పనిచేస్తున్నారు. 15 మందిని పైకి తీసుకువచ్చారు. దాంట్లో పది మందిని ఆస్పత్రిలో చేర్పించినట్లు అధికారులు తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్‌లో ఎయిర్ అంబులెన్స్‌లను వినియోగిస్తున్నారు. ఆస్పత్రిలో చేరిన కార్మికుల పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉంది. రుడల్టోవీ గనిని 1792లో ఓపన్ చేశారు. ప్రస్తుతం ఆ గనిలో 2వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు.







# పేరు మోసిన గ్యాంగ్‌స్టర్ హొటల్‌లో చెఫ్‌గా ఎందుకు మారాడు?

అతనో సాధారణ వ్యక్తి. మద్రాస్‌లోని ఓ హొటల్‌లో చెఫ్‌గా పనిచేస్తుంటాడు. కానీ అతని గతం మాత్రం పగతో రగిలిపోతుంటుంది. ప్రతీకారం తీర్చుకునే సమయం కోసం ఎదురుచూస్తుంటాడు. ఇంతకి ఆ వ్యక్తి ప్రతీకారం ఎవరి మీద? పేరు మోసిన గ్యాంగ్‌స్టర్ అయిన అతను హొటల్‌లో చెఫ్‌గా ఎందుకు పనిచేయాల్సి వచ్చింది? ఈ ప్రశ్నలకు సమాధానం దొరకాలంటే 'రాయన్' సినిమా చూడాల్సిందే అని చెబుతోంది చిత్ర బృందం. తమిళ అగ్ర హీరో ధనుష్ నటిస్తున్న 50వ చిత్రమిది. ఆయనే దర్శకత్వ బాధ్యతలు తీసుకున్నారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో సందీప్‌కిషన్, కాళిదాస్ జయరామ్ ఇతర ప్రధాన పాత్రల్ని పోషిస్తున్నారు. సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈ నెల 26న ప్రేక్షకుల ముందుకురానుంది. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ తెలుగులో ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో విడుదల చేయబోతున్నది.



# నటుడు సిద్దార్థ్ చేసిన తప్పేంటి ?



చాలా కాలం తరువాత నటుడు సిద్దార్థ్ ఓ భారీ చిత్రంలో నటిస్తున్నాడు అదే 'భారతీయుడు-2' కమల్‌హాసన్ నటించిన విజయవంతమైన చిత్రం 'భారతీయుడు' చిత్రానికి ఇది సీక్వెల్. శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సీక్వెల్ ఈ నెల 12న విడుదల కానుంది. అయితే ఈ చిత్ర టీమ్ ఇటీవల హైదరాబాద్‌లో ప్రమోషన్స్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా జరిగిన మీట్‌ది ప్రెస్‌లో ఒక విలేఖరి తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న డ్రగ్స్ క్యాంపెన్స్‌లో మీరు పాల్గొంటున్నారా? సామాజిక బాధ్యతలో మీ పాత్ర ఏమిటి అని అడగ్గా.. "ప్రతి నటుడికి సామాజిక బాధ్యత వుంటుంది. మా బాధ్యత ప్రకారం మేం పనిచేస్తాం. ఏ ముఖ్యమంత్రి అడిగినా మేం చేస్తాం. మేం చెప్పింది చేస్తేనే మీకు మా సహకారం వుంటుందని ఏ సీఎం చెప్పడు "అంటూ స్పందించాడు. ఈ వ్యాఖ్యలు మీడియాలో రకరకాలుగా ప్రచారం జరిగింది. అంతేకాదు ఈ సమాధానం పట్ల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా అసంతృప్తిగా వున్నాడని నిర్మాతలకు తెలియడంతో హుటా హుటిన ఆ తప్పును సరిదిద్దుకోవడానికి మళ్లీ సిద్దార్థ్‌తో నిర్మాతలు ఓ వీడియో బైట్‌ను సిద్దం చేసి మీడియాకు విడుదల చేశారు. భారతీయుడు-2 ప్రెస్‌మీట్‌లో నా మాటల్ని కొంతమంది అపార్థం చేసుకున్నారు. డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డికి నేను పూర్తి సపోర్ట్ అందిస్తాను. ఆయన చేస్తున్న ఇంత మంచి పనికి సహకారం అందించడం మన బాధ్యత. కేవలం ప్రభుత్వాలే కాకుండా అందరూ తమ పిల్లల భవిష్యత్తుని కాపాడుకోవాలి అని వీడియోలో చెప్పుకొచ్చారు సిద్దార్థ్. అయితే ఈ విషయంలో సిద్దార్థ్ కావాలని ఏ ప్రభుత్వాన్ని, ఎవరిని కించపరచలేదని, ఆ వుద్దేశం కూడా ఆయనకు లేదని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. అయితే ప్రెస్‌మీట్ ముగించుకుని చెన్నై బయలుదేరిన తరువాత ఫ్లైట్ దిగగానే సిద్దార్థ్‌చే ఈ వీడియో బైట్‌ను రికార్డ్ చేసి రిలీజ్ చేసి తమకు ప్రభుత్వం నుంచి ఎటువంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్త వద్దారు నిర్మాతలు.

# జీవితాలను నాశనం చేసే వ్యక్తి త్రివిక్రమ్



టాలీవుడ్ స్టార్ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ పై మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసింది సినీ నటి పూనం కౌర్. ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా త్రివిక్రమ్‌పై పూనం విరుచుకుపడిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి అతడిపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఈ మధ్య తెలుగు యూట్యూబర్ ప్రణీత్ హనుమంతు చిన్న పిల్లల విషయంలో అమ్మాయిల విషయంలో సెక్సువల్ కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై బుధవారం తెలంగాణ పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. అయితే ఈ చిన్నపిల్లలతో పాటు ఆడపిల్లలపై ఇలాంటి వ్యాఖ్యలు కొత్తేమి కాదని ఇంతకుముందు కూడా తెలుగు హీరోలు కూడా ఇలాంటి చేశారని సోషల్ మీడియాలో పెద్దఎత్తున చర్చ జరిగింది. అయితే ఇందులో త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన జల్సా సినిమాపై కూడా ప్రస్తావన వచ్చింది. జల్సా సినిమాలో పవన్ కళ్యాణ్ ఒక డైలాగ్ చెబుతాడు. పడుకోని ఉన్న అమ్మాయిని రేప్ చేస్తే ఆనందం ఏముంటుంది.. పరిగెత్తించి పరిగెత్తించి చేయాలి అనే డైలాగ్ ఉంటుంది. ఈ వ్యాఖ్యలపై రీసెంట్‌గా పూనం ఎక్స్‌లో స్పందిస్తూ.. త్రివిక్రమ్ నుంచి ఇంతకన్నా మంచి డైలాగ్స్ ఆశించడం తప్పే అవుతుంది అని తెలిపింది. దీనికి ఒక నెటిజన్ కౌంటర్ ఇస్తూ.. త్రివిక్రమ్ మీద మీకున్న ద్వేషాన్ని సోషల్ మీడియాలో చెప్పకండి అందరికి తెలుగు త్రివిక్రమ్ టాలెంట్ ఏంటో అని పెట్టాడు. ఈ కామెంట్‌కు గట్టి కౌంటర్ ఇచ్చింది పూనం కౌర్. త్రివిక్రమ్ ఎలాంటి వాడో, ఆయన చెడు స్వభావం ఎంటో నాకు తెలుసు. మగవారి ఇగో కోసం ఆయన సపోర్ట్ చేస్తారని కూడా తెలుసు. నీవు నీ అనుభవంతో మాట్లాడుతుంటే.. నేను నా అనుభవంతో మాట్లాడుతున్నాను. ఇతరుల జీవితాలను త్రివిక్రమ్ నాశనం చేస్తారు. ఒకసారి త్రివిక్రమ్ దగ్గరకు వెళ్లి తనకు ఆయన ఏం చేశాడో, వేరే వాళ్ల చేత ఏం చేయించాడో ఆయన్నే అడగండని మరోసారి ఫైర్ అయింది.

# ఇన్నాళ్ళకు అఖిల్ కి ఓ ప్రాజెక్ట్ కుదిరిందంటా!



అక్కినేని నాగేశ్వర రావు మనువడిగా ,అక్కినేని నాగార్జున తనయుడిగా అందరికి సుపరిచితుడే హీరో అఖిల్. తన మొదటి సినిమా అఖిల్ డిజాస్టర్ తరువాత ఈ హీరోకి సక్సెస్ తెచ్చి పెట్టిన సినిమాలు ఏవీ లేవు. మోస్ట ఎలిజబుల్ బ్యాచులర్ చిత్రం ఓ మోస్తారు విజయాన్ని అందుకుంది. తరువాత ఆయన తదుపరి చిత్రం ఏజెంట్ తో అతి పెద్ద పరాజయం చవిచూశాడు. ఏజెంట్ సినిమా కోసం ఎంత కష్టపడినా కథలో విషయం లేకపోవడంతో నెగెటివ్ రిజల్ట్స్ ని ఫేస్ చేయాల్సి వచ్చింది. గతేడాది ఏజెంట్ డిజాస్టర్ తరువాత అఖిల్ ఏ సినిమా మొదలు పెట్టలేదు. అయితే మోస్ట్ ఎలిజబుల్ బ్యాచులర్ లాంటి ఫ్యామిలి ఎంటర్ టైనర్ తరహాలోనే సినిమాలు ఎంపిక చేసుకోని ఉంటే అఖిల్ కెరీర్ ట్రాక్ లో పడేది. చాలా కాలం నుండి అఖిల్ మంచి కథ కోసం వేచి చూస్తున్నాడు.




# మిస్టర్ బచ్చన్ నుంచి ఫస్ట్ సింగిల్ రిలీజ్

రవితేజ కథానాయకుడిగా హరీష్‌శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. బుధవారం ఈ సినిమాలోని తొలి గీతాన్ని విడుదల చేశారు. మిక్కీ జే మేయర్ స్వరపరచిన ఈ పాటను సాహితీ రచించారు. 'చిట్టిగువ్వ పిట్టలాంటి చక్కనమ్మా..బొట్టు పెట్టి పట్టుచీర కట్టుకోమ్మ జట్టుకట్టి చుట్టమల్లె చుట్టుకోమ్మా..' అంటూ చక్కటి భావాలతో ఈ పాట సాగింది. కశ్మీర్ నేపథ్యంలో చిత్రీకరించిన విజువల్స్ ఆకట్టుకున్నాయి. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తనదైన శైలి వినోదంతో దర్శకుడు హరీష్‌శంకర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని మేకర్స్ తెలిపారు. జగపతిబాబు, సచిన్ ఖేడేకర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: ఆయనంక బోస్, రచన-దర్శకత్వం: హరీష్ శంకర్.

# అస్తిత్వ పోరులో 'తంగలాన్' ఆసక్తికరంగా ట్రైలర్

తమిళ అగ్ర హీరో విక్రమ్ నటిస్తున్న మరో ప్రయోగాత్మక చిత్రం 'తంగలాన్'. పా.రంజిత్ దర్శకుడు. స్టూడియో గ్రీన్ పతాకంపై కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ కథానాయికలు. కోలార్ బంగారు గనుల నేపథ్యంలో యథార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. త్వరలో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. బుధవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. బంగారం వేటలో రెండు తెగల మధ్య పోరుతో ఆరంభమైన ట్రైలర్ ఆద్యంతం భావోద్వేగభరితంగా సాగింది. బ్రిటీష్ అధికారులు బంగారం వెలికితీత కోసం స్థానిక తెగల వారిని పనిలో పెట్టుకుంటారు. అందులో ఓ తెగ నాయకుడిగా విక్రమ్ కనిపించారు. తన వారి అస్తిత్వం కోసం ఎంతటి సాహసానికైనా సిద్ధపడే నాయకుడిగా విక్రమ్ పాత్ర శక్తివంతంగా సాగింది. విల్లు, బరిసెలు, ఈటెలతో చేసిన యాక్షన్ సీక్వెన్స్ హైలైట్‌గా నిలిచాయి. ఈ చిత్రానికి జీవీ ప్రకాష్ కుమార్ సంగీతాన్నందిస్తున్నాడు.



# నాన్ థియాట్రికల్ రికార్డ్స్ బద్దలు కొట్టిన పుష్ప ది రూల్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ఫ్రాంచైజీ ప్రాజెక్ట్ పుష్ప ది రూల్ సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ముందుగా ప్రకటించిన ప్రకారం ఆగస్టులో రావాల్సిన ఈ చిత్రాన్ని వాయిదా వేస్తూ.. 2024 డిసెంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు తెలియజేశారు. కాగా ఇప్పుడు పుష్ప 2 హిందీ వెర్షన్ నాన్ థియాట్రికల్ రైట్స్‌కు సంబంధించిన వార్త ఒకటి హాట్ టాపిక్‌గా మారింది. తమిళ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా ఈ మూవీ నాన్ థియాట్రికల్ రైట్స్ రూ.260 కోట్ల భారీ మొత్తం పలికాయి. సింగిల్‌గా లేదా మల్టీ లాంగ్వేజ్ పరంగా చూసుకున్నా నాన్ థియాట్రికల్ రైట్స్ విషయంలో ఈ ఫిగర్ ఇండియన్ సినీ చరిత్రలోనే అతి పెద్దదని చెప్పారు. ఇప్పుడీ కామెంట్స్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాయి. ఈ మూవీకి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నుడు. ఇప్పటికే మ్యూజిక్ ప్రమోషన్స్ షురూ చేసిన బన్నీ టీం.. పుష్ప పుష్ప సాంగ్ లాంచ్ చేయగా నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. మరోవైపు రెండో సాంగ్ సూసేకి కూడా తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ, బెంగాలీ భాషల్లో నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్‌తోపాటు వేల సంఖ్యలో రీల్స్ నెట్టింట సందడి చేస్తున్నాఇ. పుష్ప ది రూల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో






# తెలుగు నేలపై చంద్రమహోదయం

చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

## నవ్యాంధ్ర సారథి...అమరావతి వారధి!

## నాదేవుడు చంద్రబాబు రేపటి తెలుగు వెలుగు లోకేష్ అంటున్న యువ నాయకుడు

### తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర తెలుగు యువత కార్యక్రమాల కో-ఆర్డినేటర్ "అనిమిని రవినాయుడు" "నేటిధాత్రి ఎడిటర్" కట్టా రాఘవేంద్రరావుతో నవ్యాంధ్ర భవితపై చెప్పిన ఆసక్తికరమైన విషయాలు ఆయన మాటల్లోనే....

హైదరాబాద్,నేటిధాత్రి:

తెలుగు దేశం పార్టీ అధినేత, ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆత్మ విశ్వాసం చాలా గొప్పది. ఆచరణ అంత కన్నా గొప్పది. పట్టుదలతో ఆయనను మించిన వారు లేదు. అనుకున్నది సాధించడంలో ఆయనకు సాటి మరొకరు లేరు. తెలుగు ప్రజల శ్రేయస్సు కన్నా మరేదీ ఆయనకు గొప్ప కాదు. తెలుగు ప్రజల జీవితాలలో వెలుగులు నింపడం కన్నా సంతృప్తి ఆయన మరొకటి లేదు. అందుకే ఆయనకు ఎన్ని సార్లు జాతీయ రాజకీయాలలో ఎన్నో అవకాశాలు వచ్చిన తెలుగు ప్రజల కోసం నిలబడ్డారు. తెలుగు నేల బాగు కోసం నిలబడ్డారు. తెలుగు గడ్డ ప్రగతి కోసం పాకులాడాడు. ఆ ప్రయాణంలో విజయాలు చూశాడు. అపజయాలు చూశారు. పొగడ్తలు చూశాడు. అవమానాలు భరించాడు. గెలిచినప్పుడు పొంగిపోలేదు. పడినప్పుడు కుంగిపోలేదు. ఓడి పోయిన ప్రతీ సారి రెట్టించిన ఉత్సాహంతో ముందుకు సాగారు. తెలుగు ప్రజలకు మేలుకొలుపు కాపుకాస్తూనే వున్నారు. తెలుగు నేలకు దిక్కెవరు అని చూడాల్సిన ప్రతి సందర్భంలో ప్రజలు చంద్రబాబును ఎంచుకుంటున్నారు. పడిలేచిన ప్రతిసారీ తెలుగు కీర్తిని నిలబెడుతున్నాడు. అదీ చంద్రబాబు అంటే...అదీ విజన్ వున్న నాయకుడి అంతరంగమంటే. తెలుగు జాతి ప్రగతి, నవ్యగతి, భవిత కోసం పుట్టిందే తెలుగు దేశం పార్టీ. తెలుగు నేలలో వెలుగు ప్రసరించాలన్నదే తెలుగు దేశం ఆలోచనా సరళి. పార్టీ పురుడుపోసున్న నాటి నుంచి తెలుగు ప్రజల శ్రేయస్సే కాంక్షగా అడుగులేస్తున్న ఏకైక పార్టీ. అలాంటి తెలుగు దేశం పార్టీ పగ్గాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన నుండి అటు రాజకీయాలు, ఇటు ప్రజల జీవన విధానాలలో వినూత్నమైన మార్పులు వచ్చాయి. ప్రభుత్వాల ఆలోచనలు కూడా మారాయి. ప్రజల శ్రేయస్సు కోసం పని చేసే రోజులొచ్చాయి. ప్రజలు ప్రభుత్వంలో భాగస్వాములయ్యారు. శ్రమ దానం పేరుతో చంద్రబాబు నాయుడు తెలుగు నేలలో సరికొత్త చైతన్యాన్ని నింపారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి పనిలో ప్రజల భాగస్వామ్యం చేశారు. అది అమరావతి నిర్మాణంలో కూడా కనిపించేలా చేశారు. ప్రపంచంలో ఎక్కడా ఒక నాయకుడిని నమ్మి ప్రజలు సుమారు 50 వేల ఎకరాలను అందించలేదు. అది ఒక్క చంద్రబాబు నాయుడు వల్లనే సాధ్యమైంది. ల్యాండ్ పూలింగ్ అనే దానిని ఆవిష్కరించారు. రాజధాని నిర్మాణంలో ప్రజలను నేరుగా భాగస్వామ్యం చేశారు. అంతటి గొప్ప ముందు చూపు వున్న నాయకుడు ఒక్కరే ఒక్కరు చంద్రబాబు నాయుడు. తెలుగు ప్రజలకు ఎలాంటి విపత్కర పరిస్థితులు వచ్చినా గుర్తొచ్చే ఏకైక నాయకుడు చంద్రబాబు. ఉమ్మడి రాష్ట్రంలో వున్నప్పుడు కరువు పరిస్థితులను పారద్రోలి రైతులకు అండగా నిలవడం కోసం ఆయన తెచ్చిన వినూత్నమైన పద్ధతులతో రైతులకు కొత్త జీవితాలు ప్రసాదింపబడ్డాయి. నీటి లభ్యత లేక కరువులు వెంటాడే తెలంగాణ, రాయలసీమలలో తక్కువ నీటి వాడకంతో పంటల సాగుకు మార్గాలన్వేశించిన నాయకుడు చంద్రబాబు. ఇప్పుడు పోలవరం లాంటి బృహత్తర ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యతలు నిర్వర్తిస్తున్న నాయకుడు చంద్రబాబు. ఇలాంటి అవకాశాలు ఏ నాయకుడికి రాలేదు. అలాంటి గొప్ప ఆవిష్కరణలు చేసిన నాయకుడు మరొకరు లేరు. పట్టిసీమ లాంటి ప్రాజెక్టును కేవలం 11 నెలలో పూర్తి చేయడం అంటే మాటలు కాదు. అది ఒక్క చంద్రబాబు వల్లనే సాధ్యమైంది. అన్ని రంగాలలో తెలుగు నేల పులకరించేలా ప్రగతిని కళ్ల ముందు ఆవిష్కరించిన ఏకైక నాయకుడు చంద్రబాబు.

రాజకీయాలలో చంద్రబాబు నాయుడును మించిన రాజకీయ చాణక్య ఎవరిలోనూ కనిపించదు. ఎందుకంటే ప్రజలను భాగస్వాములను చేసే రాజకీయాలు గతంలో ఎవరూ చేయలేదు. ఇతరులకు ఎవరికీ సాధ్యం కాలేదు. 1999 ఎన్నికలలో ఎలాగైనా గెలవాలని ఆనాడు వైఎస్. రాజశేఖరరెడ్డి చేసిన ప్రయత్నాలు చంద్రబాబు నాయుడు చిత్తు చేశారు. కేవలం ఐదేళ్లలో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో హైదరాబాదు రూపు రేఖలు మార్చారు. హైదరాబాదను సరికొత్త నగరంగా తీర్చిదిద్దారు. విశ్వనగరం చేశారు. ఒకప్పుడు హైదరాబాదులో ప్లై ఓవర్ అనేది కనిపించేది కాదు. చంద్రబాబు మొదటి సారి ముఖ్యమంత్రి అయిన వెంటనే ఏక కాలంలో 13 ఫ్లై ఓవర్ల నిర్మాణం చేపట్టిన అభివృద్ధి నమూనాను ఆవిష్కరించారు. సెక్రటియేట్ వద్ద వున్న తెలుగు తల్లి ఫ్లై ఓవర్ మొదలు నగరానికి నగిషీలు చెక్కారు. హైదరాబాద్ ను పెట్టుబడుల స్వర్గదామమం చేశారు. సైబరాబాద్ నిర్మాణం చేసి, సరికొత్త నగరాన్ని ఆవిష్కరించారు. ఐటి రంగానికి హైదరాబాద్ తలమానికం చేశారు. ఐటి హబ్ గా హైదరాబాద్ ను తీర్చిదిద్దారు. ఉమ్మడి రాష్ట్రంలో సాంకేతిక విద్యా విప్లవాన్ని తెచ్చారు. పరిపాలన అంటే ఆశామాషీ వ్యవహారం కాదు. ప్రజల మీద ప్రేమ వుండాలి. ప్రజలను చల్లగా చూడాలన్న గుణముండాలి. ప్రజలకు మేలు చేయాలన్న తపన వుండాలి. అభివృద్ధి మీద శ్రద్ధ వుండాలి. సమస్యలను ఆకలింపు చేసుకునే శక్తి వుండాలి. సమస్యల పరిష్కారానికి అవసరమైన నేర్పరితనం వుండాలి. ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించాలన్న చిత్తశుద్ధి వుండాలి. అవన్నీ చంద్రబాబులో నిండుగా వున్నాయి. అందుకే పరి పాలనలో గుప్తులను మించిన సంక్షేమం అందించారన్న పేరు సార్ధకం చేసుకున్నారు.

అమరావతి నిర్మాణాన్ని రాజధానిగా ఎంపిక చేసుకోవడంలో ఎంతో ముందు చూపు వుంది. రాజ్యాలెప్పుడు సుసంపన్నమైన, పుష్కలమైన నీటి వనరులు వున్న చోటనే వెలిశాయి. కాలగతిలో వారి చరిత్రను కూడా నిక్షిప్తం చేశాయి. తొలి తెలుగు రాజుల రాజధాని అమరావతి. తెలుగు నేలనేలిన శాతవాహన రాజ్యానికి మళ్ళీ చంద్రోదయం తెచ్చారు. రాజధానికి అమరావతిలో శ్రీకారం చుట్టారు. అటు కృష్ణా నది పరవళ్ళు, ఇటు పచ్చని మాగాణాల మధ్య అమరావతి మరో వెయ్యేళ్లు వెలిగేలా రూపకల్పన జరుగుతోంది. నిజానికి గత ఎన్నికలలో కూడా చంద్రబాబు అధికారంలోకి వచ్చి వుంటే ఇప్పటికే అమరావతి మరో హైదరాబాదు అయ్యేది. ఇప్పటికీ మించిపోయింది లేదు. ఎందుకంటే చంద్రబాబు 2014 నుంచి 2019 వరకు బలమైన పునాదులు వేశారు. ఇప్పుడు రాకెట్ వేగంతో అభివృద్ధి పరుగులు పెట్టిస్తారు. చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల ఆశా కిరణం. ఒకప్పుడు రాజకీయాలు వేరు. ఇప్పుడు రాజకీయాలు వేరు. తెలుగు దేశం పార్టీ ఆవిర్భావానికి ముందు ఆంధ్రప్రదేశ్ పరిస్థితి వేరు. ఇప్పుడు వేరు. ఒక్క సంక్షేమమే కాదు రాజకీయంలో సామాజిక న్యాయం తెచ్చింది తెలుగుదేశం పార్టీ. బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వంలో భాగస్వామ్యమయ్యేలా సరికొత్తగా రాజకీయాలకు నిర్వచనం చెప్పింది తెలుగు దేశం పార్టీ. స్థానిక సంస్థల నుంచి, రాష్ట్ర స్థాయి పాలన, రాజకీయాలలో సామాజిక న్యాయానికి పెద్ద పీట వేసింది కూడా తెలుగు దేశం పార్టీయే. అంతే కాదు మహిళలకు రాజకీయాలలో, పదవులలో సమాన స్థాయిని, అవకాశాలను కల్పించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో మహిళలకు చంద్రబాబు నాయుడు 50శాతం అవకాశాలు కల్పించారు. ఇలా చెప్పుకుంటూ పోతే మహిళా లోకానికి చంద్రబాబు చేసినంత మేలు దేశంలో ఏ నాయకుడు చేయలేదు.

ముప్పై ఏళ్ల క్రితమే జన్మభూమి కార్యక్రమంతో అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. శ్రమ దానంతో ప్రజలను బాగస్వాములు చేసి సరికొత్త పాలన ప్రజలకు పరిచయం చేశారు. హైదరాబాదును ప్రపంచానికి పరిచయం చేశారు. సైబరాబాద్ నిర్మాణం చేసి చంద్ర కాంతులు పంచారు. సాంకేతిక విద్యను తెలుగు యువతకు అందించారు. విదేశాలలో తెలుగు జాతి ప్రస్థానానికి పునాదులు వేశారు. సాఫ్ట్ వేర్ రంగాన్నే కొత్త పుంతలు తొక్కేలా చేశారు. అమరావతికి నిన్న శ్రీకారం చుట్టారు. ఇప్పుడు అమరావతికి మళ్ళీ ఊపిరి పోయనున్నారు. తెలుగు వారికి రాజధానికి నవ కాంతులు తెస్తున్నారు. ఐదేళ్ల క్రితమే కియా కార్‌ను పరుగులు పెట్టించారు. రెండేళ్లలో భవ్య రాజధాని అమరావతిని ప్రపంచ పటంలో పెట్టనున్నారు. పోల 'వరం' పూర్తి చేసి ఆంధ్రుల కల నెరవేర్చనున్నారు. పట్టిసీమకు పూర్వ వైభవాన్ని తెచ్చి సీమలో సిరిసంపదలు పెంచనున్నారు. రాయలసీమను రతనాల సీమ చేయనున్నారు. కోన సీమకు కొత్త శోభలు అద్దనున్నారు. పెట్టుబడుల వెల్లువ తెచ్చి పారిశ్రామిక దారులు వేయనున్నారు. గతంలో చంద్రబాబు చేసిన అభివృద్ధిని తుడిచేయాలని గత పాపకులు చూశారు. కానీ ప్రజలు తగిన గుణపాఠం వారికి నేర్పి అభివృద్ధి కొనసాగింపు చంద్రబాబు తో మాత్రమే సాధ్యమని ప్రజలు బలంగా నమ్మారు. యువ తరం కలలకు రెక్కలు తొడగనున్నారు. సరికొత్త అలోచనలతో స్కిల్ డెవల ప్మెంట్ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. అసలు ఆంధ్రప్రదేశ్ లో చదువుకొని నిరుద్యోగులగా వున్న యువతరం లెక్కల గణన చేపట్టి, వారి సాంకేతిక పరిజ్ఞానాన్ని బట్టి ఉద్యోగ కల్పనకు పూనుకోవడం అంటే సామా న్యమైన విషయం కాదు. యువతరం భవిష్యత్తుకు విప్లవాత్మకమైన మార్గం వేయడమే అవుతుంది. దేశంలోని అన్ని రాష్ట్రాల ఆదర్శంగా తీసుకొనే విధానమౌతుంది. ఐదేళ్లలో అమరావతిని అంతర్జాతీయ నగరాలకు దీటుగా నిలబెట్టనున్నారు. రాజనీతిలో తన పాలనతో రాయల సరసన నిలిచారు. తెలుగు నేలన చరిత్రలో నారా చంద్రబాబు నాయుడు ఆ చంద్ర తారాత్కం నిలిచిపోతారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999